# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 19-02-2024 | సంపుటి: 16 | సంచిక: 334 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## కేంద్రం ఆధార్ కార్డుల్ని డీయాక్టివేట్ చేస్తోంది

**మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు**



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రం రాబోయే లోక్‌సభ ఎన్నికల ముందు రాష్ట్రంలోని ప్రజల ఆధార్ కార్డులను

మిగతా 2లో..


## ఆసక్తికరంగా మారిన మధ్యప్రదేశ్ రాజకీయం

**కమల్ నాథ్ కు మద్దతుగా ఢిల్లీకి వెళ్లిన ఎమ్మెల్యేలు**



మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది. ఆదివారం కమల్‌నాథ్ వర్గం ఎమ్మెల్యేలు కొందరు ఢిల్లీకి చేరుకున్నారు. వీరంతా పార్టీ అగ్రనాయకత్వం ఫోన్‌కాల్స్‌కు

మిగతా 2లో..



## జేపీ నడ్డా పదవీకాలం పొడగింపు

**బీజేపీ జాతీయ మండలి ఆమోదం**



బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలాన్ని పొడగింపుపై బీజేపీ జాతీయ మండలి ఆమోదం తెలిపింది. జూన్, 2024 వరకు ఆయన పదవినీ పొడగించారు. గతంలో కూడా ఇలాగే పలుమార్లు జేపీ నడ్డా నాయకత్వాన్ని బీజేపీ పెంచుతూ వస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జనవరిలో

మిగతా 2లో..

## డబుల్ ఇంజన్‌తో నిరుద్యోగులకు డబుల్ దెబ్బ

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు**

ఉత్తరప్రదేశ్‌లో నిరుద్యోగుల పరిస్తితులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ %ఆ% వేదికగా స్పందించారు. యూపీలో కొనసాగుతొన్న బీజేపీ ప్రభుత్వంలో నిరుద్యోగుల పరిస్థితి తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

మిగతా 2లో..





## గత ముప్పై ఏళ్లలో అభివృద్ధి చెందిన హైదరాబాద్

### పెట్టుబడులకు అనువైన ప్రాంతం నగరం

### ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీ

### తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్

### సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధానకార్యాలయం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి పరిధి నానక్ రామ్ గూడ వద్ద ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అగ్ని ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.17 కోట్ల క్రెడాయ్, 15వ ఆర్థిక సంఘం నిధులతో 29,653 చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 అంతస్తుల్లో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగిందని అన్నారు. అందుకే హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా మారిందని అన్నారు. ప్రమాదం జరిగినపుడు

మిగతా 2లో..




## ఐటీడీఏల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

### గిరిజన గ్రామాలలో విద్యా వైద్యం ఉపాధికి పెద్దపీట

### ఆదివాసీలు విద్యాభివృద్ధిలో మరింత మెరుగుపడాలి

### విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు

### కాంగ్రెస్ హయాంలోనే పోడు పట్టాలు అందజేశాం

### ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి

గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా వైద్యం ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో విద్యా వ్యవస్థను బలిపేతం చెసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మిగతా 12లో..

## సూర్యపేటలో మరో గురుకుల విద్యార్థిని ఆత్మహత్య



సూర్యాపేటలో జిల్లాలో మరో గురుకుల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. గురుకులంలో చదువుతోన్న ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న వారం రోజుల వ్యవధిలోనే పదో తరగతి విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. హోం సిక్ లీవుల్లో ఇంటికి వెళ్లిన పదో తరగతి విద్యార్థిని తన ఇంట్లోనే శనివారం (ఫిబ్రవరి 17) ఆత్మహత్య చేసుకుంది. అసలేం జరిగిందంటే.. సూర్యాపేటలో జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్, జ్యోతి దంపతుల

మిగతా 2లో..

## తెలంగాణలో బీజేపీ ఎన్నికల.. సమర శంఖం

### రేపటినుంచి బీజేపీ విజయ సంకల్ప యాత్ర

**తెలంగాణలో బీజేపీ ఎన్నికల సమర శంఖం పూరించేందుకు సిద్ధమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో మెజార్టీ సీట్లు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఆ పార్టీ ప్రజల వద్దకు వెళ్లనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 20 నుంచి చేపట్టే విజయ సంకల్ప యాత్రలకు ఆ పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రచార రథాలను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.**

తెలంగాణలో కమలదళం దూకుడు పెంచింది. 17 లోక్ సభ సీట్లపై గురి పెట్టింది. హైదరాబాద్‌లో ఎంఎంఐను ఓడించాలే వ్యూహాలను పదను పెడుతోంది టీబీజేపీ. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కన్నా సీట్లతో పాటు ఓట్ల శాతం కూడా పెరగడంతో పార్లమెంట్ ఎన్నికల్లో మరింత సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఐదు యాత్రాలతో యాక్షన్ ప్లాన్ చేపట్టింది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఫస్ట్ వరకు తెలంగాణ వ్యాప్తంగా యాత్రలకు రంగం సిద్ధమైంది. కేంద్రంలో 400 ప్లస్ పక్కా..తెలంగాణ గతంలో కన్నా ఎక్కువ

మిగతా 2లో..



## నిజామాబాద్‌లోనే పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి

**కేంద్రానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ**



ఇటీవల ప్రధాన మంత్రి ప్రకటించిన జాతీయ పసుపుబోర్డును నిజామాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ వ్యవసాయ, మారెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారు. ఈ విషయాన్ని ఆయన ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు పసుపు రైతుల చిరకాల ఆకాంక్ష అని, అందుకు కేంద్ర ప్రభుత్వం స్పందించి పసుపు బోర్డు ఏర్పాటుకు అక్టోబర్‌లో గెజిట్ విడుదల చేసిందని పేర్కొన్నారు. అయితే అందులో ఏర్పాటు చేసే ప్రదేశం, బడ్జెట్ ప్రతిపాదనలేవీ లేవని తెలిపారు. రాష్టంలో పసుపు పండించే జిల్లాల్లో నిజామాబాద్ ప్రధానమైనదని, బోర్డును అక్కడే ఏర్పాటు చేయాలని సూచించారు.

## గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం

### పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపిస్తున్నారు

### అప్పుడే విద్యుత్ కోతలు మొదలయ్యాయి

### కరెంటు కోసం సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు చేస్తున్నారు

### భారాస నేత నిరంజన్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ కోతలు మొదలయ్యాయని, రైతులు సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేస్తున్నారని భారాస నేత నిరంజన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇప్పటి వరకు మూడు ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు పడింది. మిగిలిన రైతులకు రైతు బంధు సొమ్ము ఎప్పుడిస్తారు? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా.. 72 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీలేదు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదు. అక్కడ 10 గ్యారంటీలు అమలు కావడం లేదని ప్రతిపక్షంగా ఉన్న భాజపా నేతలు ఆందోళన చేస్తున్నారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదు.

ఆరు గ్యారంటీలపై తెలంగాణలో భాజపా నేతలు ఎందుకు ప్రశ్నించడంలేదు. హామీలు అమలు చేయమని అడగడానికే ప్రతిపక్షం ఉంది. హామీల గురించి ప్రశ్నిస్తే వంద రోజులు ఆగండి అంటున్నారు. భారాస ఏం మాట్లాడినా కాళేశ్వరాన్ని ముందుకు తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు ఉంటే విచారణ జరిపించండి.. కానీ, వెంటనే సాగునీరు అందించే ఏర్పాట్లు చేయండి"

మిగతా 2లో..

# సంపాదకీయం

## బురిడీ కొట్టించి పదేళ్లు కాలయాపన

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విబజన హామీలు గాలికి పోయాయి. ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ధి పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఎపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తే సింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషిండం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విబజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఎపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగు తున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు.. ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

## సూర్యపేటలో మరో గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

కుమార్తె అస్మిత (15). అస్మిత ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదవుతుంది. అయితే ఫిబ్రవరి 10న అదే గురుకుల స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదవుతున్న విద్యార్థిని వైష్ణవి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈనేపథ్యంలో విద్యార్థులందరినీ వారి ఇళ్లకు పంపించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఉండటానికి 4 రోజులపాటు హోం సిక్ సెలవులు ఇచ్చారు. దీంతో అస్మిక కూడా తల్లిదండ్రులతో తమ ఇంటికి వచ్చింది. సోమవారం తరగతులు పున:ప్రారంభం కానున్నాయని, రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండమని అస్మితకి తల్లి జ్యోతి చెప్పింది. అనంతరం రోజువారీ లానే అస్మిక తల్లి శనివారం ఉదయం కూలి పనికి వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్‌కి అస్మిత ఉరి వేసుకుని కనిపింది. దీంతో అస్మిక మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వచ్చే రెండు నెలల్లో విద్యార్థులకు పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పలు చోట్ల విద్యార్థులు పరీక్షల భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లక్నోలో మరో ఘటన.. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన 12వ తరగతి విద్యార్థి మహ్మద్ డేనియల్ ఆదివారం ఉదయం 5.53 గంటలకు ఉరివేసుకుని మృతి చెందాడు. తాను చేసిన తప్పులు క్షమించరానివని, పశ్చాత్తాపంతో షాకింగ్ నిర్ణయం తీసుకుంటున్నానని, క్షమించమని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. ఒడిషా సెంట్రల్ యూనివర్శిటీ (%జఖూ%) కోరాపుట్‌లో ఓ విద్యార్థిని తన హాస్టల్ గదిలో శవమై కనిపించింది. ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తండ్రి తపన్ కుమార్ దాస్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కాగా విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు కొద్ది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఏం జరుగుతోంది..? విద్యార్థులు ఎందుకు ఇలా వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు..? అని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లేకపోవడంతో ఇలాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేకపోతుందన్నారు. తక్షణమే పూర్తిస్థాయి సంక్షేమ శాఖ మంత్రిని నియమించడంతో పాటు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కవిత సూచించారు.

## కేంద్రం ఆధార్ కార్డుల్ని డీయాక్టివేట్ చేస్తోంది

మొదటిపేజీ తరువాయి..

'డీయాక్టివేట్' చేసిందని, తద్వారా ప్రజలకు వచ్చే ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు పొందకుండా చేశారని ఆదివారం ఆరోపించారు. బీర్భూమ్ జిల్లాలో జరిగిన ప్రజాపంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఒక వ్యక్తికి ఆధార్ లేకపోయినా, తమ ప్రభుత్వం వివిధ రాష్ట్ర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తూనే ఉంటుందని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా



ఉండాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆధార్ కార్డుల్ని డీయాక్టివ్ చేస్తోందని, బెంగాల్ లోని అనేక జిల్లాల్లో ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ జరిగిందని, వారు ఆధార్ కార్డుల్ని డీలింక్ చేస్తున్నారని, దీని వల్ల ప్రజలు బ్యాంకుల ద్వారా లక్ష్మీ భండార్, ఉచిత రేషన్ వంటి ప్రయోజనాలను పొందకుండా చేస్తున్నారని ఆరోపించారు. అయితే ఆధార్ కార్డు లేకపోయినా పథకాల లబ్ధిదారులకు చెల్లిస్తూనే ఉంటాం.. ఒక్క లబ్ధిదారుడికి కూడా ఎలాంటి ప్రభావం ఉండదని ఆమె తెలిపారు. హర్యానా, పంజాబ్ రైతులు చేసున్న ఆందోళనకు ఆమె మద్దతు ఇచ్చారు. బెంగాల్ రైతులకు ఎలాంటి సమస్యలు లేవని అన్నారు. ఎంఎస్‌పీపై రైతులు చేస్తున్న నిరసనలకు సెల్యూట్ చేస్తున్నా అని, వారిపై దాడులను ఖండిస్తున్నట్లు మమతా బెనర్జీ అన్నారు.

## ఆసక్తికరంగా మారిన మధ్యప్రదేశ్ రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

స్పందించకపోవడంతో.. ఏం జరుగుతుందనే ఉత్కంఠ నెలకొంది. తమ నాయకుడు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, ఆయనకు మద్దతు ఇస్తామని ఢిల్లీ బయల్దేరడానికి ముందు వీరంతా వ్యాఖ్యానించినట్లు సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు కమల్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ వీడరని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. ఐటీ, ఈడీ, సీబీఐ దాడులకు



భయపడి ఆయన పార్టీ మారే వ్యక్తి కాదన్నారు. నిజమైన కాంగ్రెస్ నాయకుడన్నారు. కమల్ నాథ్ రాజకీయ ప్రయాణం మొదలైంది ఇక్కడేనని అన్నారు. పార్టీ ఆయనకు అన్ని రకాల పదవులు ఇచ్చిందన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆయన్ను మూడో కుమారుడిగా పేర్కొనేవారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి కాంగ్రెస్‌ను వీడుతున్నారనడం ఊహాగానాలే నని దిగ్విజయ్ సింగ్ కొట్టి పారేశారు. గతేడాది చివర్లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకు పరిమితమైంది. దీనికి కమల్‌నాథ్ కారణమని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. దీంతోపాటు ఆయన కుమారుడు నకుల్ నాథ్ లోక్‌సభ అభ్యర్థిత్వంపై స్పష్టత లేకపోవడంతో శనివారం తండ్రీకుమారులు పార్టీ మారనున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో ఇద్దరు ఢిల్లీకి చేరుకున్నారు. మరోవైపు పార్టీ మార్పు జరిగితే ముందుగా సమాచారం ఇస్తానని విలేకరులతో కమల్‌నాథ్ చెప్పడంతో ఆ వార్తకి మరింత బలం చేకూరింది. అయితే, కాంగ్రెస్ నాయకులు మాత్రం వాటిని కొట్టిపారేశారు. మరోవైపు 66 మందిలో 23 మందిని తమతో తీసుకెళ్లేందుకు కమల్‌నాథ్ వర్గం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. దానివల్ల పార్టీ ఫిరాయింపుల చట్టం తమకు వర్తించదని భావిస్తున్నట్లు సమాచారం.

# గత ముప్పై ఏళ్లలో అభివృద్ధి చెందిన హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..




అందరికంటే ముందుండేది ఫైర్ డిపార్ట్ మెంట్. ప్రజల రక్షణ కోసం ఫైర్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పోరాడుతారని కితాబు ఇచ్చారు. ప్రపంచంతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోంది. నగరంలో శాంతి భద్రతలు సరైన విధంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని స్పష్టం చేశారు. గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగిందని సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే, మరింత ఉన్నతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకొస్తామని తెలిపారు. త్వరలో 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకు రాబోతున్నట్లు ప్రకటించారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నామని సీఎం తెలిపారు. మెట్రో రద్దు కాలేదన్న సీఎం, ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేయబోతున్నామన్నారు. ఫార్మా సిటీలు కాదు. ఫార్మా విలేజ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. అపోహలు వద్దు. మా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకెళతామన్నారు. గతంలో సృష్టించిన సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మా విధానం అన్న ముఖ్యమంత్రి.. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లిమిటెడ్ ఇన్వెస్టర్లు ఒకచోట ఉంటే ఏ సమస్య అయినా సులువుగా పరిష్కారం అవుతుందని అన్నారు. త్వరలో అగ్నిమాపకశాఖలో 1000 ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. ఫైర్ డీజీ సూచన మేరకు పోలీసుశాఖలో ప్రమాదవశాత్తూ చనిపోతే వచ్చే బెనిఫిట్స్‌ను అగ్నిమాపకశాఖలో కూడా ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. పోలీసుశాఖలో ఉండే బెనిఫిట్స్ ఫైర్‌శాఖకు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి 'మెగా మాస్టర్ ప్లాన్-2050' తీసుకొస్తామని వెల్లడించారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫైర్ డీజీ వై నాగిరెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, ఏడీజీలు సంజయ్‌కుమార్ జైన్, సౌమ్యామిశ్రా, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

అని కోరారు. మేడిగడ్డ బరాజ్‌లో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేండ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. గత ప్రభుత్వంపై బురదజల్లేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో హరీశ్‌రావు జవాబులకు కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి తట్టుకోలేకపోయారని తెలిపారు. సభా సంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలను ఏమైనా అంటే బీజేపీ నేతలకు రోషం పొడుచుకొస్తున్నదని, రాష్ట్రంలో ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ హామీల కోసం బీజేపీ పోరాడుతుంటే, తెలంగాణలో మాత్రం బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు వంతపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ 72 రోజుల పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప కొత్తగా ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీలకు కావాల్సినన్ని నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదని మండిపడ్డారు. వనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టును నిజాం నవాబులు కట్టారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒడిశా నుంచి కూనవరం మీదగా గోదావరిలో కలిసే శబరి నదికి, కాళేశ్వరానికి సంబంధమేమిటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టి శబరికి అన్యాయం చేశారనడంతో అర్థం లేదని ఎద్దేవా చేశారు. మంత్రులు సోయితో మాట్లాడాలని సూచించారు. వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంలో మాటతప్పితే విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. సమావేశంలో శాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత మేడిపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జేపీ నడ్డా పదవీకాలం పొడగింపు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించిన ఈ నిర్ణయానికి ఆదివారం పార్టీ జాతీయ కౌన్సిల్ ఆమోదం లభించింది. అంతేకాకుండా పార్లమెంటరీ బోర్డు ఆమోదానికి లోబడి స్వతంత్రంగా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని జేపీ నడ్డాకు కట్టబెట్టారు.న్యూఢిల్లీ వేదికగా బీజేపీ జాతీయ కౌన్సిల్ మీటింగ్ జరుగుతోంది. ఈ మీటింగ్ రెండో రోజు ఈ నిర్ణయం వచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో వ్యూహాలు చర్చించేందుకు పార్టీ ముఖ్యనేతలు సమావేశమయ్యారు. అమిత్ షా కేంద్రమంత్రి అయ్యాక 2019లో బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలను చేపట్టారు. నడ్డా 2020లో పూర్తిస్థాయి పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టారు. జనవరి



నెలలో అమిత్ షా మాట్లాడుతూ.. జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడగిస్తున్నట్లు చెప్పారు. ఆయన నాయకత్వంలోనే బీజేపీ పలు విజయాలను నమోదు చేసిందని అన్నారు. శనివారం బీజేపీ కౌన్సిల్ మీటింగ్‌లో జేపీ నడ్డా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ 370 కంటే ఎక్కువ సీట్లను గెలిచేలా, ఎన్డీయేకు 400 సీట్లు దాటేలా బీజేపీ కార్యకర్తలు, నేతలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# తెలంగాణలో బీజేపీ ఎన్నికల.. సమర శంఖం

మొదటిపేజీ తరువాయి..

గెలుస్తామన్నారు రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి. సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటాలనే ఉద్దేశంతో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలు, 119 అసెంబ్లీ స్థానాలు చుట్టేయాలని కమలం పార్టీ ప్రణాళిక రచించింది. ఈ మేరకు17 పార్లమెంట్ స్థానాలను 5 క్లస్టర్లుగా విభజించింది. ఐదు క్లస్టర్లలో భాగంగా మొత్తం 4,238 కిలోమీటర్ల మేర ఈ రథయాత్రలు సాగనున్నాయి. యాత్రల ముగింపు సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. విజయ సంకల్ప యాత్రలకు రాష్ట్ర ప్రముఖులు నేతృత్వం వహించనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎంపీ డా.కె. లక్ష్మణ్, పార్టీ సీనియర్ నేతలు, డీకే అరుణ, ఈటల రాజేందర్ ఇతర నాయకులు ఆయా క్లస్టర్ల పరిధిలో పాల్గొననున్నారు. పదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రతిపక్షాల వైఫల్యాలను విజయ సంకల్ప యాత్రలతో ప్రజలకు వివరించనున్నారు. కాగా, బస్సు యాత్రల సందర్భంగా ఆయా చోట్ల నిర్వహించే కార్నర్ మీటింగ్‌లకు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, జాతీయ బీజేపీ నేతలు హాజరు కానున్నారు.కొమురం భీం



క్లస్టర్: ఆదిలాబాద్ జిల్లా ముథోల్‌లో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ బస్సు యాత్రను ప్రారంభిస్తారు. ఈ యాత్ర.. 21 అసెంబ్లీ నియోజకవర్గాలను, 3 పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ముగుస్తుంది. వికారాబాద్ జిల్లా తాండూర్ మొదలయ్యే బస్సు యాత్రను గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రారంభిస్తారు. ఈ యాత్ర 28 అసెంబ్లీ నియోజకవర్గాలు, 4 పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కరీంనగర్ లో ముగుస్తుంది. భువనగిరిలో ప్రారంభమయ్యే బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. హైదరాబాద్ లో ముగుస్తుంది. భద్రాచలంలో మొదలయ్యే బస్సుయాత్ర.. 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ములుగు జిల్లాలో ముగుస్తుంది. కృష్ణా నది మక్తల్ వద్ద బస్సు యాత్రను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించనున్నారు. ఈ బస్సు యాత్ర 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ నల్గొండలో ముగుస్తుంది.

## డబుల్ ఇంజన్‌తో నిరుద్యోగులకు డబుల్ దెబ్బ

మొదటిపేజీ తరువాయి..



డబుల్ ఇంజన్ ప్రభుత్వం అంటే నిరుద్యోగులకు డబుల్ దెబ్బ అని తీవ్ర స్థాయిలో బీజేపీ నేతలను విమర్శించారు.ఇవ్వాళ యూపీలో ప్రతి యువకుడు నిరుద్యోగం అనే వ్యాధితో భాదపడుతున్నాడని అన్నారు. 1.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న చోట, గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పిహెచ్‌డి హోల్డర్లు కనీస విద్యార్హత ఉన్న పోస్టుల కోసం కూడా లైన్‌లో నిలబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .ఇక్కడ రిక్రూట్ మెంట్ జరగడం ఒక కల అని రాహుల్ అన్నారు. ఒకవేళ రిక్రూట్ మెంట్ జరిగితే పేపర్ లీక్ అవుతుందని, పేపర్ ఇస్తే ఫలితాలు తొందరగా రావని, వాటికోసం నెలల తరబడి వేచి చూసి, ఫలితం వచ్చిన తర్వాత అది కోర్టుకి చేరడం జరుగుతోంది. నిరుద్యోగి తరచుగా కోర్టు చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నారు. ఆర్మీ నుంచి రైల్వే వరకు, విద్యావిభాగం నుంచి పోలీస్ ఉద్యోగాల వరకు ప్రతీ ఉద్యోగం కోసం ఏళ్ళ తరబడి నిరీక్షిస్తూ లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారారని తెలిపారు. ఈ నిరాశ్యపు చిట్టడవిలో చిక్కుకున్న విద్యార్థి డిప్రెషన్‌కు గురై కుంగిపోతున్నారని, వీటన్నిటితో బాధపడుతూ.. తమ డిమాండ్లతో వీధుల్లోకి వచ్చినప్పుడు పోలీసుల నుండి లాఠీ దెబ్బలు తింటున్నాడని ఆవేదన వ్యక్త పరిచారు. ఒక విద్యార్థికి, ఉద్యోగం అనేది ఆదాయ వనరు మాత్రమే కాదు, అతని కుటుంబ జీవితాన్ని మార్చే కల. ఈ కల చెదిరిపోవడంతో, మొత్తం కుటుంబం యొక్క ఆశలు అడియాశలవుతున్నాయని అన్నారు. ఇంకొన్నాళ్లు వేచి చూడాలని, కాంగ్రెస్ విధానాలే యువత కలలకు న్యాయం చేస్తాయని, వారి తపస్సు వృథా కాదని ట్వీట్ లో రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.

## రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమితో పని చేస్తాం

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏకి వ్యతిరేకంగా ఇండియా కూటమితో పని చేస్తామని స్పష్టం చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ. దేశంలో రాజకీయ పార్టీలను భయపెట్టి పాలన సాగిస్తున్న బీజేపీకి ప్రజల చేతిలో ఓటమి ఖాయమన్నారు. ఈవీఎం టాంపరింగ్‌లను నమ్ముకున్న బీజేపీ 400 సీట్ల మాట మాట్లాడుతుందని, రాష్ట్రంలో జగన్, చంద్రబాబు,తో సహా దేశంలో అనేక మంది సీఎంలు బిజెపికి మోడీకి లొంగిపోయారు అని నారాయణ అన్నారు. వైసీపీ, టీడీపీలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో పోటీ చేసేందుకు సిద్ధం అంటున్నారు.సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. "బీజేపీ చెప్పేది పూజలు, చేసేవి బెదిరింపు రాజకీయాలు. దేశంలో ఉన్న ముఖ్యమంత్రులను బెదిరించి బీజేపీ తన దారికి తెచ్చుకుంటుంది. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బీజేపీకి నాలుగు వందల సీట్లు ఎలా వస్తాయి?. వాళ్ళు ఈవీఎం టాంపరింగ్‌ను నమ్ముకున్నారేమో !. ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తుంది. అందుకే అరవింద్ కేజ్రీవాల్ లాంటి నాయకుడిని కూడా బీజేపీ తన గుప్పెట్లోకి బంధించింది. జాతీయ స్థాయిలో ఎన్డీఏకి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. ఇండియా కూటమితో పనిచేస్తాం.రాష్ట్రంలో మోడీ అడుగులకు, జగన్ ,చంద్రబాబు మడుగులు వత్తుతున్నారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలకు వ్యతిరేకంగా పోటీ చేస్తాం. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కూటమితో ఎన్నికల బరిలో దిగుతాం." అని ఆయన వెల్లడించారు.

# ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం పోటాపోటీ

## కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పెరుగుతున్న ఆశా వాహులు
## ఆత్రం భాస్కర్ వైపు కాంగ్రెస్ చూపు



ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 18, (ప్రజాజ్యోతి)

అదిలాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం పోటాపోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం పోటీ రోజు రోజుకు పెరుగు తుంది. అందులో అదిలాబాద్ టికెట్ కోసం నాయకులు తీవ్రం గా పోటీ పడుతున్నారు. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ టికె ట్ కోసం పైరవీలు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగా ణ రాష్ట్రంలో అత్యధిక స్థానాల ను కైవసం చేసుకుని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇక పార్ల మెంటు ఎన్నికల్లోను విజయ దుందుభి మోగించాలని పట్టు బడుతుంది. ఇందులో భాగం గానే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తెలంగాణలో అధిక సీట్లు కైవసం చేసుకోవచ్చు అన్న అభి ప్రాయంతో ఆ పార్టీ టికెట్ కోసం నాయకులు పోటీపడుతున్నా రు. ఈ మధ్యకాలంలో కొందరు ఉద్యోగులు సైతం రంగంలోకి దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినట్లయితే తాము పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందు తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పైరవీలు సైతం తీవ్రం చేశారు. రాష్ట్ర, ఢి ల్లీ స్థాయిలోనూ టికెట్లు కోసం పోటీ జరుగుతుంది. అధిష్టానం వద్ద పలుకుబడి గల నాయకు లు కొందరు వారి వారి అనుకూ లస్తులకు టికెట్ల కోసం పైరవీలు చేస్తున్నారు. పలుకుబడి గల నాయకులతో అధిష్టానం పై ఒత్తిడి పెంచుతున్నారు. అది లాబాద్ పార్లమెంటు టికెట్ కోసం ఈసారి తీవ్రమైన పోటీ నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు ఎ మ్మెల్యే స్థానాలను గెలుచుకో వడంతో ఆ పార్టీ నాయకులు జోష్ మీద ఉన్నారు. అంతే కా కుండా ఇటీవల ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు తర లిరావడంతో ఆ కార్యకర్తల్లో, అపార్టి నాయకుల్లో మరింత ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఇంద్రవెల్లి సభకు వేలాది మంది జనం రావడంతో ఇక పార్లమెం టు స్థానం కూడా కైవసం చేసు కోవచ్చన్న ఆశ పార్టీ నాయకు ల్లో నెలకొంది. దీంతో అనేక మం ది రంగంలోకి దిగి ఆ పార్టీ టికె ట్ కోసం ప్రయత్నాలు చేస్తు న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా తెలం గాణ రాష్ట్రంలో అధికారంలో ఉండడంవల్ల ఏదేని న్యాయం జరుగుతుందని, భావించి అనే కమంది నాయకులు పార్టీ టికె ట్ కోసం పైరవీలు చేస్తున్నారు. ఉద్యోగులు సైతం ముందుకు రావడం గమనార్హం. గత అసెం బ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం పైర వులు చేసి బంగపడ్డ ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ పార్ల మెంట్ టికెట్ కోసం తీవ్రమైన ప్రయత్నాలు జరుపుతున్నారు. జాతీయ స్థాయిలోనూ ఆయన పైరవీ లు కొనసాగుతున్నాయి. జీవిత బీమా కంపెనీలో ఉద్యోగి గా పని చేస్తున్న దౌలత్రావు మోకాసి తనదైన రీతిలో పార్ల మెంట్ టికెట్ కోసం తీవ్ర ప్రయ త్నాలు చేస్తున్నారు. అంతే కా కుండా కాంగ్రెస్ పార్టీలోని సీని యర్ నాయకులు శ్రావణ్ కుమార్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ల తోపాటు కోట్నాక్ తిరుపతి, ఆడే గజేందర్, భరత్ చౌవాన్, వినోద్ నాయక్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్టును ఆశించి భంగపడ్డ వారందరూ తిరిగి పార్లమెంటు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన అజ్మీర శ్యాం నాయక్, ప్రభుత్వ ఉద్యోగులు సుగుణక్క, ఆత్రం భాస్కర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, తదితరులు దాదాపు 28 మంది ఈ ఆదిలాబాద్ పార్లమెంటు టికెట్ కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ముఖ్యంగా ఐటీడీఏ లో పనిచేస్తున్న ప్రముఖ ఉపా ధ్యాయుడు, ఇన్చార్జి అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి (ఏపిఓ)ఆత్రం భాస్కరవైపు అధిష్టానం మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈయనకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనుసూయ సీతక్క ఆశీస్సులు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ అంతర్గత ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు సైతం ఆత్రం భాస్కర్ కు అనుకూలంగా నివే దిక అధిష్టానానికి సమర్పించిన ట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టా నం సైతం ఆత్రం భాస్కర్ కు టికెట్టు ఇచ్చినట్లయితే గెలు పోటములు ఎలా ఉంటాయి అనే దానిపై పార్టీ అంతర్గత నివేదికను తెప్పించుకున్నట్లు సమాచారం. ఆత్రం భాస్కర్ వైపు ఆదిలాబాద్ జిల్లాలోని అనేకమంది ఆదివాసీలు మొ గ్గుచూపుతున్నారు. అంతే కా కుండా ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఆత్రం భాస్కర్ కు టికెట్ ఇచ్చినట్లయితే గెలిచే అవకాశా లు ఉంటాయని భావిస్తున్నారు. అధిక మంది ఉద్యోగులు ఆయ న వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఆత్రం భాస్కర్ కు పలుమార్లు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నట్లు ఇచ్చి చివరికి చేజారి పోయా యి. ఆత్రం భాస్కర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి గతంలో నిరా కరించారు. గతంలో బోథ్ అసెం బ్లీ స్థానం నుంచి ఎమ్మె ల్యేకు పోటీ చేయడానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు టికె ట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యా యి. అయితే ఈసారి ఆయన నేరుగా స్వయానా పార్లమెంట్ టికెట్ ను ఆశిస్తున్నారు. దీని కోసం ఆయన హైదరాబాద్ వెళ్లి గాంధీభవన్ లో ఇటీవల దరఖా స్తు సైతం చేసుకున్నారు. పార్టీ అధిష్టానం కూడా ఆత్రం భాస్క ర్ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఆత్రం భాస్కర్ గురించి పార్టీ అధిష్టానం ఆరా తీసినట్టు సమాచారం.

# బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి కార్యక్రమం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో వృద్ధుల, వికలాంగుల, అనాధశ్రమం లో క్యాతనపల్లి మొట్టమొదటి గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి సందర్భంగా వారి మనుమడు బద్రి సంతోష్ కుమార్ కుటుం బ సభ్యుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.తాత పేరును స్మరిం చుకుంటూ ఆయన ఊరికి చేసిన సేవలను కొని యాడుతూ వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వృ ద్ధులకు, వికలాంగులకు, అనాధలకు భోజనం, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాతనపల్లి మొట్టమొదట ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని 1958 నుండి 1971 వరకు మూడు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ, అప్పట్లో బద్రి వెంకటయ్య కు క్యాతనపల్లి దుబ్బపల్లి, కురు మపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో భూములు ఉండేవి. తరచూ రైతులతో వివిధ అంశాలపై చర్చించడం, పెళ్లిళ్లు అయినా కుటుంబంలో ఎవరైనా చనిపోయిన ఆర్థికంగా సహాయం చేయ డం తన సొంత ఖర్చుతో కరెంటు, రోడ్లు వేయిం చడం ఏ కష్టం వచ్చినా గ్రామస్తులకు పెద్దది క్కుగా ఉండేవాడని, జిల్లాలోని ముఖ్య నాయకు లతో సత్సంబంధాలు ఉండడం ఇలా అందరికీ పరిచయస్తుడు కావడంతో గ్రామస్తు లందరూ ఆయనను సర్పంచిగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు.బద్రి వెంకటయ్య తండ్రి బద్రి రామయ్య స్వాతంత్ర సమరయోధుడని రజాకార్ల చేతిలో మరణించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బద్రి సంతోష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# భక్తులతో కిటకిటలాడుతున్న బాసర ప్రసిద్ధ క్షేత్రం





బాసర ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆదివారం సెలవు దినం కావడంతో పెరిగిన భక్తుల తాకిడి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు త్వరలో పరీక్షలు దగ్గర పడుతుండడంతో పెన్నులు, ప్యాడ్లను ఉంచి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విద్యార్థిని విద్యార్థులు. చిన్నారులకు అక్షర శ్రీకారం చేయిస్తున్న భక్తులు..సరస్వతి నమో నమః నామ స్మరణతో మార్మోగుతున్న ఆలయం.



# ఘనంగా సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



ముథోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేసుకలు ఘనంగా నిర్వహించారు. ముథోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అధ్యక్షతన రాజేష్ బాబు, అభినవ సర్ధార్ ఆధ్వర్యంలో బైంసా పట్టణంలోని సేవాలాల్ చౌక్ లో పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒక జాతికే కాదు అందరికీ ఆదర్శవంతులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం భైంసా పట్టణ అధ్యక్షులు నాజం సింగ్, జాదవ్ సార్, కమిటీ సభ్యులు, బైంసా పట్టణ అధ్యక్షుడు ఏను పోతుల మల్లేష్, కౌన్సిలర్లు గాలి రవి, దిలీప్,మాజీ బైంసా పట్టణ అధ్యక్షుడు బాలాజీ సూత్రావే, తాలోడ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు


# సేవాలాల్ జయంతి పోస్టర్ విడుదల



నేరడిగొండ ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి):

ఈనెల 20న జిల్లా కేంద్రంలోని రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని, ఆదివారం మండల కేంద్రంలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో లైవ్ ఇంద్రవెల్లి అధ్యక్షుడు వసంతరావు, నాయకులు రవీందర్, మహేందర్, అంబాజీ, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రి గ్రామంలో ఉపాధి హామీ పథకం పై సమగ్ర చర్చ...



జైనత్ ( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 18..

అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కాప్రి గ్రామంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమగ్ర చర్చ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమగ్ర చర్చ చేపట్టారు. ఆడిట్ అధికారి , పంచాయతీ కార్యదర్శి , మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు, పాల్గొని గత సంవత్సరం జరిగిన పనులు, ఇంకా ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బుల గురించి చర్చించడం జరిగింది.

# 22 న ఇంద్రవెల్లికి బిజెపి బస్సు యాత్ర

## బస్సు యాత్ర ఇంచార్జ్ రావుల రామనాథ్

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 18, (ప్రజా జ్యోతి)




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుల తో తలపెట్టిన బస్సు యాత్ర ఈ నెల 22 న ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చేరుతుందని, బస్సు యాత్ర ఇంచార్జ్ రావుల రామనాథ్ తెలిపారు. ఈ విజయ సంకల్ప బస్సు యాత్ర 3వ సారి మోదీ ప్రధాన మంత్రి కావాలన్న లక్ష్యం తో రాష్ట్ర నాయకులతో బస్సు యాత్ర చేపడుతున్నామని, ఇందులో ప్రతీ ఒక్కరూ పాల్గొని ఈ యాత్రను విజయవంతం చే యాలని యాత్ర ఇంచార్జి రావు ల రాంనాథ్ కోరారు. ఆదివారం ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్య క్రమంలో ఇంద్రవెల్లి జడ్పిటిసి సభ్యురాలు అర్క పుష్పలత, మండల అధ్యక్షులు ఆరేలిరా జలింగం, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ దీపక్ సింగ్ శేఖావత్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్య క్షులు చంపత్ రావు పటేల్, ఉ పసర్పంచ్ రాథోడ్ రాధిక, మం డల ఉపాధ్యక్షులు రాథోడ్ భీం రావ్, శక్తి కేంద్రీ ఇంచార్జ్ ఆడే సంజయ్, జాదవ్ ధన్ సింగ్, దె వపూజే మారుతి, తెలంగ్ రావ్, పేందూర్ గణేష్, లు పాల్గొన్నారు.


# బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి కార్యక్రమం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో వృద్ధుల, వికలాంగుల,అనాధశ్రమంలో క్యాతనపల్లి మొట్టమొదటి గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి సందర్భంగా వారి మనుమడు బద్రి సంతోష్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.తాత పేరును స్మరించుకుంటూ ఆయన ఊరికి చేసిన సేవలను కొనియాడుతూ వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు భోజనం,పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాతనపల్లి మొట్టమొదట ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని 1958 నుండి 1971 వరకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ, అప్పట్లో బద్రి వెంకటయ్య కు క్యాతనపల్లి దుబ్బపల్లి, కురుమపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో భూములు ఉండేవి. తరచూ రైతులతో వివిధ అంశాలపై చర్చించడం, పెళ్లిళ్లు అయినా కుటుంబంలో ఎవరైనా చనిపోయిన ఆర్థికంగా సహాయం చేయడం తన సొంత ఖర్చుతో కరెంటు, రోడ్లు వేయించడం ఏ కష్టం వచ్చినా గ్రామస్తులకు పెద్దదిక్కుగా ఉండేవాడని, జిల్లాలోని ముఖ్య నాయకులతో సత్సంబంధాలు ఉండడం ఇలా అందరికీ పరిచయస్తుడు కావడంతో గ్రామస్తులందరూ ఆయనను సర్పంచిగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు.బద్రి వెంకటయ్య తండ్రి బద్రి రామయ్య స్వాతంత్ర సమరయోధుడని రజాకార్ల చేతిలో మరణించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బద్రి సంతోష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# శాస్త్రీయతను కనుమరుగు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

మంచిర్యాల, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి బ్యూరో):-



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేటి సమాజంలో శాస్త్రీయత అనేది పూర్తిగా లేకుండా చేయాలని చూస్తుందని విజ్ఞాన దర్శిని ఫౌండర్, అధ్యక్షుడు రమేష్ ఆరోపించారు. జిల్లాలోని శ్రీరాంపూర్ సిఐటియు కార్యాలయంలో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మతోన్మాదం, సైన్స్, పాలకుల వైఖరి అంశంపై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, 104 సంవత్సరాల చరిత్ర ఉన్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సంస్థకు కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రయోగాలు చేయకుండా డబ్బులు ఇవ్వడం లేదని, అదేవిధంగా ఆర్ఎస్ఎస్ ఆద్వర్యంలోని సూడో సంస్థకు గత పది సంవత్సరాలుగా భారీలుగా నిధులు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. దేశంలో సైన్సు అభివృద్ధి చేయకుండా, ఆవు మూత్రమే సైన్స్ అని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల్లో మూఢతత్వాన్ని పెంచుతూ, కార్పొరేట్ సంస్థలు, దాని అధిపతులు ప్రజల సంపదను ఎంత దోచుకుంటున్నారో తెలియకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు నేర్చుకునే పాఠ్య పుస్తకాల్లోని శాస్త్రీయత పాఠలను సైతం తొలగించిందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన ప్రజల ఆకలి, నిరుద్యోగం, విద్యా, వైద్యం, ఉపాధి, కనీస వేతనం లాంటి సమస్యలు పరిష్కారం చేయకుండా, ప్రజల ఆలోచన విధానాన్ని మార్చుడానికి అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలందరి మతం పేరుతో మూఢత్వంలోకి నెట్టివేస్తుందన్నారు. శాస్త్రీయతను సమాజంలో పూర్తిగ లేకుండా చేసి ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచడం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం, మరల అధికారంలోకి రావలెనే బీజేపీ విధానాలకు ప్రజలు, విద్యార్థులు, యువత ఆలోచించాలన్నారు. ప్రజల్లో ఉన్న మూఢవిశ్వాసాలను పారద్రోలి, శాస్త్రీయతను సమాజంలో తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని కోర్ కమిటీ సభ్యులు శోభారాణి, మహమ్మద్ అలీ, మహేష్, తోకల రాజేశం, బిడంకి చందు, కాదాసీ రవీందర్, కనకరపు అశోక్, దుంపల రంజిత్ కుమార్, మోహన్, మిడివెల్లి రాజు, సామల ఉమారాణి, దుర్గం సిద్ధార్థ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన ఓ మహిళను కాపాడిన గంగా పుత్రులు

బాసర ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది వద్ద అమానుష సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇంట్లో భర్తతో,అత్తమామల వేధింపులు ఓ మహిళను ప్రాణాలపైకి తీసుకొచ్చింది..ఏకంగా ఇంట్లో మూడు సంవత్సరాల బాబుని వదిలిపెట్టి కడుపులో మూడు నెలల గర్భ తో ఉన్న మహిళ గోదావరి నదిపై నుండి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది.. నిండు గర్భంతో ఉన్న మహిళ పై సరస్వతి అమ్మవారు కళ్ళు తెరిచిందో లేక గోదారమ్మ కని కరించిందో..! ఏమో గానీ మహిళ ప్రాణాలతో బయటపడింది... ఇక వివరాల్లోకి వెళితే బాసర గోదావరి నదిలో బోధన్ పట్టణానికి చెందిన (26) మహిళ గోదావరి నదిలో దూకి ఆత్మహత్యయత్నం చేసుకుంది... అక్కడే ఉన్న గంగాపుత్రులు గుండ్ల పందరి, రాజు లు గమనించి ఆమెను చేరదీసి ప్రాణాలు కాపాడారు.... బాసర పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇప్పించారు..మరోసారి ఇలాంటి ఘటన లు జరగకుండా అధికారులు ఎల్లవేళలా ఇద్దరు సిబ్బంది ని గోదావరి బ్రిడ్జ్ పై అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.....

# బాసరలో అలరించిన అష్టావధానం



బాసర ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర్ నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము సరస్వతి స్తూప కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల ఆశ్రమములో జరిగిన అష్టావధాన కార్యక్రమం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో అవధానిగా ఎంవి పట్వర్ధన్, పృచ్ఛకులుగా డాక్టర్ కోవెల శ్రీనివాసచార్య, పొందిడి పురుషోత్తం రావు, జాదవ్ పుండలిక్ రావు పాటిల్, పీసర శ్రీనివాస్ గౌడ్, గంగుల చిన్నన్న, కడారి దశరథ్, కొండూరు పోతన్న,బసవ రాజు, ఆశ్రమ వ్యవస్థాపకులు అంబికానాత శర్మ, కవయిత్రి ఆవుల చంద్రకళ, తెలుగు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన నీలాదేవి



ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి)

ఇచ్చోడ మండల కేంద్రంలో అభినవ పంక్షన్ హాల్ లో ఆది వారం యూనియన్ బ్యాంక్ మేనేజర్, దుర్వ ఆనంద్ రావు పదవి విరమణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కుస్రం నీలా దేవి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆనంద్ రావు దంపతులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్య క్రమంలో పెందూర్ జల పతి, పెందూ ర్ మారుతి, పెందూర్ లక్ష్మణ్‌రావు, సీతారాం పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడుగా ముతా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీహరి

గద్వాల్ ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అక్షయ ఫంక్షన్ హాలులో ఆదివారం తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నాలుగు సంవత్సరాల కాలం పూర్తి చేసుకోవడంతో 2024-2028సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఎన్నికల అబ్జర్వర్ గా పి.అచ్యుత్ రెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా న్యాయవాది ఏ,శరత్ చంద్రలు హాజరై రాష్ట్ర అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో తెలంగాణ




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల తైక్వాండో అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్య క్షుడిగా ముతా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీహ రి, టెక్నికల్ చైర్మన్ గా వెంకటస్వామి,టెక్నికల్ డైరెక్ట ర్లుగా మల్లికార్జున్ గౌడ్, రామాంజనేయులు, కోశాధి కారిగా సంతోష్, తెలంగాణ రాష్ట్ర కార్యాలయ కార్య దర్శిగా రాజ్ కుమార్, ఇతర కార్యదర్శులను, ఉపాధ్యక్షు లను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. అంతేకాకుండా ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు,ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో కరాటే సర్టిఫికేట్ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు.తమపై ఎంతో నమ్మకం ఉంచి రెండోసారి ఎన్నుకోవడం పట్ల వారు కృతజ్ఞతలు తెలి పారు. తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ నమ్మకాని వమ్ము చేయకుండా రాబోవు రోజుల్లో తైక్వాండోను దేశంలోని నలుమూలల గ్రామాలకు విస్తరింపజేసేందుకు రాష్ట్ర అసోసియేషన్ తరపున నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**సి సి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మాజీ ఎమ్మెల్యే**



అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 18: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మం



డలంలోని. శివాంజనేయ దేవాలయం దగ్గర 5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ భూమి పూజ చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ఏ,సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి. ఎర్రవల్లి ఉప సర్పంచ్ పద్మ వెంకటన్న,ఎంపిటిసి నీలి శ్రీనివాసులు, ఎర్ర వల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# గుడి కాదు గుంత

- సంవత్సరాలు గడుస్తున్న పూడ్చని ఆర్ అండ్ బి అధికారులు.
- ఇలా జెండా పాతి వదిలేసారు.
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు.



మునిపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) కంకోల్ చౌరస్తా నుండి కప్పడి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మేళ సంఘం చౌరస్తాలో కల్వర్టు వద్ద పైపులు పగిలిపోయి గుంతలు పడ్డాయి. సంవత్సరాలు గడుస్తున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గుంతను పూర్చటంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఇక్కడ ప్రమాదం ఉందని తెలిపే ఓ జెండాను పాతేసి మా పని అయిపోయినట్లు చేతులు దులుపుకున్నారు. తెలియని వారు అకస్మాత్తుగా చేస్తే ఇక్కడ ఏదో గుడి ఉన్నట్టు ఉన్నది అనే అనుకునే విధంగా చుట్టూ రాళ్లని పేర్చి తెల్ల సున్నం వేసి కాషాయం జెండాను పాతారు. విచిత్రం ఏమిటంటే ఇదేదో మారుమూల గ్రామాలకు వెళ్లే చిన్న రోడ్డు కాదు. ఇది నేషనల్ హైవే 65వ జాతీయ రహదారు నుండి కనుక వదులుకొని రాయికోడ్ ఝరాసంగం నారాయణకే బీదర్ జహీరాబాద్ తదితర ప్రధాన పట్టణ ప్రాంతాలకు వెళ్లే డబుల్ రోడ్డు. ఈరోజు ద్వారా 24 గంటలు ప్రజలు మొదలుకొని మంత్రులు ఎమ్మెల్యేలు కలెక్టర్లు తరచుగా తిరుగుతూనే ఉన్నారు. అయినా ఈ చిన్న రోడ్డును ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కలివేటిని పూర్తి చేయాలని ప్రజలను సమాధానం నుంచి తప్పించాలని ప్రజలు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి18: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం కంచు పాడు గ్రామానికి చెందిన, డిసిసి వైస్ ప్రెసిడెంట్ రామయ్య ఆచారి ఆధ్వర్యంలో. శ్రీనివాస్ గౌడ్ అనుచరులు సుమారు 200 మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఆలంపూర్ మాజీ శాసనసభ్యుడు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ఏ, సంపత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అన్ని విధాలుగా ఆదుకుంటానని అంతేకాకుండా మన ప్రభుత్వం ఉన్నది మన ప్రభుత్వంలో అన్ని విధాలుగా మనము డెవలప్ చేసుకునే విధంగా ముందుకు కొనసాగాలని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉండవల్లి మండల అధ్యక్షుడు గోపాల్, అలంపూర్ మండల అధ్యక్షుడు రాము, ఐజ మండల అధ్యక్షుడు జయన్న, చిన్న ఆముదాలపాడు సర్పంచ్ కె నాగేష్, కాంగ్రెస్ నాయకులు తేజ ,రమణ, జి శంకర్ ,షాలు, వెంకటేశ్వర్లు



,ఉపేంద్ర గౌడ్, తదితరులు ఉన్నారు.

# గద్వాల జిల్లాకు బస్సుల కొరత

**ఆర్టీసీకి సహకరించాలి : డిపో మేనేజర్ మంజుల**

గద్వాల్ ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18: జోగులాంబ గద్వాల్ జిల్లాకి బస్సులు కొరతగా ఉన్నందువల్ల ప్రతి ఒక్కరు కూడా మాకు సహకరించాలని గద్వాల్ బస్సు డిపో మేనేజర్ మంజుల కోరడం జరిగింది.రాష్ట్ర మహా కుంభ మేళా మేడారం జాతర సంధర్భంగా జోగుళాంబ గద్వాల డిపో నుండి 39బస్సులు,176మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీ పై వెళుతున్న కారణంగా, ప్రయాణికులు అర్థం చేసుకొని సహకరిం చాలని డిపో మేనేజర్ మంజుల కోరారు.ఈనెల 18 నుండి 25 వరకు వారం రోజులపాటు డిపో పరిధిలో కేవలం 40బస్సులు మాత్రమే నడుస్తాయన్నారు.బస్సులు సిబ్బంది కొరతవల్ల కలిగే అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.




# నిర్మల్ భరోసా సెంటర్ ను ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తి నిర్మల్ జిల్లా ఎస్పీ

**తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఏ.కర్ణ కుమార్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి

నిర్మల్ జిల్లా కేంద్రం ప్రధాన ప్రత్యక న్యాయ మూర్తి మాట్లాడుతూ.. పోక్సో చట్టం మరియు పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఉమెన్ అండ్ చెల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్., అన్నారు.

భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సిడబ్ల్యుసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు.



పోలీసు స్టేషన్ లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉం టుం



దని అన్నారు.

మహిళలు మరి యు పిల్లల పై జరిగే నేరాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్., తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, ఏవో యూనుస్ అలీ, సూపరింటెండెంట్ లక్ష్మినర్సమ్మ, సూపరింటెండెంట్ శ్రీనివాస్, నిర్మల్ పట్టణ సిఐ పురుషోతం చారి, నిర్మల్ గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఆర్ఐలు సైలెం దర్, రాంనిరంజన్, రామకృష్ణ, డబ్ల్యు ఎస్ఐ సుమాంజలి, సుమలత, జ్యోతిమణి, ఆర్ఎస్ఐ వినోద్, ఎస్పీ సిసి వెంకట రమణ, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు, డిపిఓ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్స్ , తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి



దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆల రఘుపతి రెడ్డి, ఆల శశివర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. రఘుపతి రెడ్డి, శశివర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులకు ఉచితంగా టి షర్టులను పంపిణీ చేశారు. బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రీడాకారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న ఆల

దేవరకద్ర, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ మండలాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల వివాహ వేడుకలలో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోలో శంకరుడికి అభిషేకం చేసిన శివస్వాములు



గద్వాల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18: జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మన్నాపురం రూప సంపత్ కుమార్ దంపతులు, శివస్వాములతో కలిసి బోలో శంకరుడైన శివుడికి పంచామృతాలతో, పండ్ల రసాలతో, విభూదితో రకరకాల అభిషేకాలు నిర్వహించారు.దీంతో శివ నామస్మరణంతో మార్మోగాయి.అనంతరం మధ్యాహ్నం శివస్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం (భిక్ష) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న గురుస్వామి,దర్శల్లి,ధరూర్ రవి,సీతారాములు, గోపిరెడ్డి,కంసాలి రవి,చిన్న కిష్టన్న,బక్ర రవి,గవ్వల సీతారాములు,జోలు కిష్టన్న,చాకలి పరుశ,సాయి,మున్నా,ఈశ్వర్, బరాస, ఆంజనేయులు,మలరాజు,ఎరుకలి సవారన్న, తదితరులు ఉన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల ఆకలి బాధను తీర్చండి

**పాఠశాల లో పనిచేసే కార్మికుల ఆకలి బాధను తీర్చండి 18 నెలల వేతన బకాయిలు చెల్లించండి : సిఐటియు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి


నిర్మల్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ కళాశాల అనుబంధ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల వేతన బకాయిలు చెల్లించాలని గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చంచాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ పోస్టుమెట్రిక్ హాస్టల్స్ ఔట్సోర్సింగ్ వర్కర్లు మరియు ఆశ్రమ పాఠశాలల ఐదు నెలల వేతన బకాయిల కోసం డైలీ వేజ్ వర్కర్లు వినతి పత్రాన్ని సమర్పించారు 18 నెలలు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న వేతనాల చెక్కును వెంటనే క్లియర్ చేయాలని కోరారు డైలీ వేజ్ వర్కర్లకు రావలసిన ఐదు నెలల జీతాలు ఇవ్వాలని కోరారు వేతనాల సమస్యను పరిష్కారం చేయకపోతే ఈ నెల ఫిబ్రవరి లో



ఆందోళన కార్యక్రమం రూపొం దించి వివిధ దఫాలో కార్యక్రమాలు నిర్వహిస్తా మని ఈ ప్రభుత్వానికి హెచ్చరించడం జరుగుతుంది, ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నాయని 26వ తేదీ లోపు వేతనాలు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని లేదంటే 27వ తేదీ నుంచి వంట బంద్ చేసి సమ్మె నిర్వహిస్తాము,జీతం లేకుండా ఎలా బతకాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు డిమాండ్ సమస్య పరిష్కారం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రభుత్వం అధికారులు కార్మికుల సమస్యలు అంటే చులకన భావంతో ఉన్నారని పేర్కొన్నారు ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెలలోనే పదో తరగతి పరీక్షలు ఉన్నాయని ప్రభుత్వం మా సమస్యలు పట్టించు కోవట్లేదు కాబట్టే సమ్మె చేయటం తప్ప మరొక మార్గం లేదని సిఐటియు పేర్కొన్నది 12,500 ఉన్న జీతాన్ని 9 వేలకు తగ్గించాలని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని సిఐటియు పేర్కొన్నది డైలీ వేజ్ వర్కర్లకు 2023 జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్క్యులర్ అమలు చేసి వేతనాలు పెంచాలని ఏరియర్స్ తో సహా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న కార్మికులకు లో క్యాటరింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది

# అస్సాం గిరిజనుల సమస్యలు పరిష్కారిస్తాం

**ఎంపీ సోయం బాపూరావు**



ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 18,( ప్రజాజ్యోతి)

అస్సాంలో ఆదివాసి గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా మని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు స్పష్టం చేశారు. ఆదివారం అస్సాం నుంచి గిరిజనులు ఢిల్లీలో ఎంపీ సోయం బాపూరా వు ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు తెలియ జేశారు. రిజర్వేషన్ పాలసీలు, సమస్యలు, ఆస్సాం లో గిరిజ నులు ఎదుర్కొంటున్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతికంగా, సామాజి క, సంస్కృతి సంప్రదాయాలకు, విద్యా , వైద్య సమస్యలు ఎదు ర్కొంటున్నారని ఎంపీ సోయం బాపూరావు కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్యలని త్వర లోనే పరిష్కారిస్తామని ఎంపీ అన్నారు.అస్సాం గిరిజనులు కాశీరాం, గంగారం, దీరు, ఖానా పూర్ బీజేపీ నాయకులు, అది లాబాద్ జిల్లా దిశ కమిటీ మెంబర్ నంది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనమడే హంతకుడు..

* హత్య కేసును ఛేదించిన పరిగి పోలీసులు.



పరిగి, ఫిబ్రవరి 18: (ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లాలో పరిగి మండలం, గడిసింగాపూర్ గ్రామానికి చెందిన హరిజన్ నర్సమ్మ (70) శుక్రవారం అనుమానస్పదంగా చనిపోయిన విషయంలో ఈ నెల16 న మృతురాలి సొంత చెల్లెలు కొడుకు అయిన బూర్గు వెంకటయ్య, మృతురాలి మరణం మీద మృతురాలికి మనుమడు హరిజన్ గణేశ్ పై అనుమానం ఉందని ఫిర్యాదు చేసారు. పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అనుమానస్పద మృతి కింది కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇదేక్రమంలో గణేశ్ కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఉదయం అందాజ 06.00 గంటల సమయంలో పరిగి బస్టాండ్ వద్ద గణేశ్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. మృతురాలి భర్త నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయాడు, వీరికి సంతానం లేదు. మృతురాలి భర్తకు ఇద్దరు తమ్ముళ్ళు వున్నారు. ఈ ముగ్గురి వాటాగా వచ్చే 2.28 ఎకరాల భూమిని సమానంగా పంచకుండా మృతురాలి భర్త ఎల్లయ్య ఒక్కడి పేరు మీద ఉండటంతో అతడు చనిపోయిన తర్వాత కూడ ఆ మొత్తం భూమి అతడి భార్య అయిన మృతురాలి పేరు మీదకు అయింది. దాంతో మిగిలిన వాళ్ళు భూమిని తమ పేరు మీద కూడ చేయమని అడిగిన మృతురాలు చేయలేదు. ఆమెకు వచ్చే రైత్తు బందు డబ్బులు, పీయం కిసాన్ డబ్బులు, వృద్దాప్య పింఛన్, 35 కిలోల బియ్యం కూడ కూడ మరిది వాళ్ళకు కానీ, వాళ్ళ పిల్లకు కానీ ఇవ్వకుండా ఇబ్రహీంపూర్ లోని ఆమె చెల్లెలు పిల్లలకు, తమ్ముడికి ఇచ్చేది. ఆ విషయంలో తమకు మాత్రం ఏమి ఇవ్వడం లేదని, నిందితుడు మృతురాలిని అడిగి ఆమెను తిట్టి గొడవపెట్టుకునేవాడు. అప్పుడప్పుడు బలవంతంగా డబ్బులు తీసుకునేవాడు. ఆమె పేరు మీద ఉన్న మొత్తం భూమి కూడ తమ తమ్ముళ్ళకు, చెల్లెలు పిల్లలకు చేసి ఇస్తానని మృతురాలు అప్పుడప్పుడు అనడంతో, తన నాన్నమ్మకు భర్త లేకున్న, పిల్లలు లేకున్న మాకు మాత్రం ఏమి ఇవ్వకుండా అన్నీ వాళ్ళకే ఇచ్చి, చివరికి భూమి కూడ వాళ్ళకే చేసి ఇస్తానని అంటుంది. కావున ఆమెను ఎలాగైనా చంపేయాలని బలంగా నిర్ణయించుకుని ఆ నిర్ణయంలో భాగంగానే ఈ నెల15 న రాత్రి అందాజ 10.00 గంటల సమయంలో నర్సమ్మ ఆమె ఇంట్లోనే నిద్రిస్తుండగా, ఆమె ఇంట్లోకి వెళ్ళి ముఖం మీద ఎడమ వైపు పిడిగుద్దులు గుద్ది, ఆమె తల కింద ఉన్న దిండుతో ఊపిరి ఆడకుండా ఆమె ముఖం మీద పెట్టి నొక్కి, తర్వాత ఆమె చీర కొంగుతో, పక్కన ఉన్న కేబుల్ వైరుతో ఆమె గొంతుకు బిగించి నర్సమ్మ ను చంపాడు. దర్యాప్తులో భాగంగా పరిగి సిఐ శ్రీనివాస్ నిందితుడిని విచారించి, నిందితుడు గణేశ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. ఇట్టి కేసును 48 గంటలు గడవకముందే నిందితుడిని పట్టుకుని సమగ్ర దర్యాప్తు నిర్వహించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చనైనది. ఇట్టి కేసులో త్వరిత గతిన దర్యాప్తు నిర్వహించిన ఎస్ఐ యం. సంతోష్ కుమార్ ను అలాగే సిబ్బందిని సిఐ శ్రీనివాస్ అభినందించారు.

## పొంగులేటి వారి వివాహా రిసెప్షన్‌కు హాజరైన గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



గార్ల, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీమతి శ్రీ లక్ష్మీ దంపతుల ప్రథమ పుత్రుడు చి: లోహిత్ రెడ్డి చి:ల:సౌ: భవాని గార్ల వివాహా రిసెప్షన్ కు హాజరైన గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ దంపతులు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి దంపతులు, మండల నాయకులు ఆడెపు వెంకటేశ్వర్లు, మీరా పఠాన్, పాలేరు వెంకటేశ్వర్లు, జాటోత్ రమేష్, బానోత్ సురేష్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం





సంగెం, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి): మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో మహిళలకు అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. అనంతరం శిబిరంలో మహిళకి రొమ్ము క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్, చాతి ఎక్స్రే, జి ఆర్ బి, హెచ్ఐ పరీక్షలు మగవారికి నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని ఉద్దేశించి మన అమెరికా తెలుగు సంఘం సభ్యులు చిన్నాల రామ్మోహన్ మాట్లాడుతూ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన అమెరికా అధ్యక్షులు డాక్టర్ గనగోని శ్రీనివాస్, శ్యామల ప్రదీప్, ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ భాస్కర్, వినోద్ కుమార్ రిటైర్డ్ ఏసిపి డాక్టర్ పరంజ్యోతి, బన్ను సొసైటీ జనరల్ మేనేజర్ రాజేందర్, మాజీ సర్పంచ్ బొల్లె బోయిన కిషోర్ యాదవ్, ఎంపిటిసి చిదిరాల రజిత రాజు, తోట ప్రభాకర్, సాయి, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నెక్కొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) న్యూస్: నెక్కొండ మండలం ప్రగతి హై స్కూల్ఆవరణలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు 20 సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించిన వారందరూ ఒకచోట కలుసుకొని మధురాను స్మృతులను గుర్తు చేసుకున్నారు విద్య నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోడె రాము, అనుముల రాము, కొత్త రమేష్ రెడ్డి, బోడ మోహన్, మోహన్, కేదారి, రాజు కుమార్, సందీప్, రవికుమార్ దేవేంద్ర, శృతి, అరుణ, ఫర్వీన్, రజిత శ్రీలత గౌసియా ఉపాధ్యాయులు కొడూరి అశోక్ కుమార్ కదురు సాంబయ్య వెంకట్ రెడ్డి యూసప్ అలీ విద్యాసాగర్ కర్ణాకర్ రాము లిల్లీ పుష్ప సంధ్యారాణి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయండి



టేకుమట్ల ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి న్యూస్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి రేనుకుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వర్గీకరణ అంశం చివరి ఘట్టంలో ఉందని, వర్గీకరణ మాదిగ ల చిరకాల కోరిక అని , మంద కృష్ణ మాదిగ తోనే వర్గీకరణ సాధ్యం అవుతుందని ,త్వరలో వర్గీకరణ జరిగి మాదిగ మరియు ఉపకులాలు ఫలితాల్ని అనుభవించబోతున్నారని ఈ చివరి ఘట్టంలోనే మాదిగ లందరూ తమ ఐక్యతను చాటుకోవాలని అందులో భాగంగానే వరంగల్ లో జరిగే సమావేశానికి ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు రాంరాంచందర్ మాదిగ,నాయకులు అకినపెల్లి మల్లయ్య మాదిగ, రాంకుమారస్వామి, మచ్చ రాజయ్య, తదతరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వడ్ల నందు ఫౌండేషన్

ధారూర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): బంట్వారం మండల పరిధిలోని మాల సోమవారం గ్రామానికి చెందిన వడ్ల వీరన్న 65 సంవత్సరాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు తన తరపున 5000.రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,ఐక్కన్న ద్వార మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ.... మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

* సైకాలజిస్ట్ పోగు అశోక్



శాయంపేట ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సైకాలజిస్ట్ అసోసియేషన్స్ జెయింట్ సెక్రెటరీ పోగు అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని తెలంగాణ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల ఇంచార్జ్ నిర్మల అధ్యక్షతన జరిగిన విద్యార్థులకు ప్రేరణ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్ష సమయంలో భయం లేకుండా స్వేచ్ఛగా ఆత్మ విశ్వాసంతో రాయాలని పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేస్తూ వారిని ఉత్తేజితులను చేశారు. భయపడితే మనలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది కాబట్టి ప్రతి విద్యార్థి కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నప్పుడే విజయాలు లభించడం సులభం అవుతుందని, ఆత్మవిశ్వాసం మన ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుంది అని అన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ విద్యార్థులు ఆసక్తితో చదివినట్లయితే అది మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆసక్తి ఉంటే ఏ శక్తి కూడా మనల్ని ఆపలేదని విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. విజయం లభించాలంటే సమయాన్ని వృథా చేయకుండా సరైన రీతిలో ఉపయోగించుకోవాలని, కాలాన్ని అర్థం చేసుకున్నవాడు జీవితాన్ని వ్యర్థం చేసుకోడు అంటూ కాలం విలువ తెలుసుకోవాలని సూచించారు. అనంతరం ఇంఛార్జి నిర్మల మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రేరణ అవగాహన సదస్సులు చాలా అవసరమని, దాని ద్వారా విద్యార్థులలో కొంత అవగాహన కలిగి వారు ఉత్తేజితులు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పోగు అశోకుని ప్రిన్సిపాల్ మేడం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్, స్వప్న,ధన్ పాల్,సురేష్, నిర్మల పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



కొడకండ్ల / జనగామ ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి) : గౌడ జన హక్కుల పోరాట సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలో గల కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్, కమిటీ మండల అధ్యక్షుడు దండంపల్లి సోమయ్య గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల గౌడ సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో గౌడన్నల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సతీష్ గౌడ్, గోపా నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని నాగరాజు గౌడ్, కేజీకేఎస్ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి గౌడ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మెట శేఖర్ గౌడ్, మామిడి మల్లయ్య గౌడ్, నర్మెట రాము గౌడ్, ఐల వెంకన్న గౌడ్, ఒడపల్లి రమేష్ గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, నర్మట ఉపేందర్ గౌడ్, కూటికంటి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

* ధూపదీప నైవేద్య అర్చక సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ : పి.నాగ దక్షిణామూర్తి



కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన మంగళవారం మధ్యాహ్నం తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రతీ ధూపదీప నైవేద్య అర్చకుడు హాజరై జయప్రదం చేయాలని ధూపదీప నైవేద్య అర్చక సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నాగ దక్షిణామూర్తి కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్య పథకం ప్రస్తుతం రాష్ట్రంలో 6500 ల దేవాలయాలకు అమలు అవుతుందన్నారు.14 ఏండ్ల క్రితం ఒక వేయి రూపాయాలు ద్రవ్యాలకు ,15 వందల రూపాయలు అర్చకునికి గౌరవ వేతనం ఇచ్చే వారు గత ప్రభుత్వం దఫ దఫాలుగా పెంచి ప్రస్తుతం 4 వేల రూపాయలు ద్రవ్యాలకు 6 వేలు అర్చకునికి గౌరవ వేతనం అందిస్తుంది. జీవన వ్యయం పెరగడం, ప్రభుత్వం ఇచ్చే 6 వేలే సరిపోవడం లేదంటే అవికూడా రెగ్యులర్ గా ఇవ్వకపోవడంతో అర్చకుని కుటుంబ పోషణకు, దేవునికి ధూపదీప నైవేద్యాలు సమర్పించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏడు నెలల క్రితం నూతనంగా నియామకమైన అర్చకులకు ఈనాటికీ ఒక్క రూపాయి కూడా గౌరవ వేతనం రాలేదు. అందువల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రతలు ప్రధాన ఎజెండాగా శాంతియుతంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి హాజరయ్యే అర్చక సంఘం నాయకులు, అర్చకులు, ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా పూర్తి సమన్వయంతో శాంతియుతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## 23న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

- వెల్లడించిన ఆలయ కమిటీ నిర్వాహకులు



తాండూర్ ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి: తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23న ఆదిదేవతలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా పార్వతీదేవి తరపున గౌడి మంజుల, వెంకటేశం దంపతులు కాగా, పరమేశ్వరుడి తరపున గౌడి సాయి దీపిక, రమేష్ దంపతులు పాల్గొంటారని చెప్పారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వామి వారికీ ప్రత్యేక పూజలు వేద పండితుల మంత్రో చరణల మధ్య మధ్యాహ్నం 12 గంటల 5 నిముషాలకు మడపతి రాజశేఖర్ స్వామి, కిషోర్ పంతులు, విజయ స్వామిల సమక్షంలో ఏ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది అన్నారు. నాలుగు గంటలకు స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాల నిర్వాహక కార్యవర్గ సభ్యులు నర్సిములు మేఘమాల,గౌడి వెంకటేశం,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, హన్మయ్య, మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ,శివ స్వాములు, గ్రామ ప్రజల సహకారం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు భావనోళ్ల నీలమ్మ, హన్మయ్య దంపతులు,భావనోళ్ల చంద్రకళ, శంకర్ యాదవ్ దంపతులు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే



యాలాల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి : యాలాల మండల కేంద్రంలో ఆదివారం వివాహ వేడుకలో శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అందలం... అందుకు కాంగ్రెస్ నిదర్శనం

యాలాల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి: అభివృద్ధికి నిదర్శనమైన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మండల వ్యాప్తంగా అభివృద్ధి పరవళ్ళు తొక్కుతుందని పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి విన్నపం మేరకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మంజూరు చేయడంతో ఆ పనులను ఆదివారం జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబాతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా త్వరలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకొని మారుమూల ప్రాంతాలు కూడా నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తన రూపు రేఖలలో మార్చుకొని అభివృద్ధి పథంలో ముందు నిలవనున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాండూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు అనునిత్యం పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య మొయినొద్దీన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూస శేఖర్ గోనెగారి శ్రీనివాస్ సంకారం లాలు కరాటే వెంకటేష్ ఉప్పలి నర్సింలు దూస వెంకటేశం మ్యాదరి నవీన్ అంబురె అనిల్ బోయిని ఉమేష్, చిట్టపల్లి రాజు జి. అంజి, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా

బషీరాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని స్టేట్ ఫైనాన్స్ కమీషన్ కార్యాలయం లో ఆదివారం రోజు స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ ఐఏఎస్ స్మిత్ సబర్వాల్ సమక్షంలో చైర్మన్ గా సిరిసిల్ల రాజయ్య మరియు సభ్యులు గాయం, రమేష్ మహారాజ్ పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగింది ఈ సందర్భంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎం రమేష్ మహారాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు యువ నాయకుడు యం రోహిత్ మహరాజ్, పెద్దాముల్ జెడ్పీటీసి ధార సింగ్, ఉత్తమ్ చంద్ జనార్ధన్ రెడ్డి, నగప్ప, గోపాల్ ,నర్సి రెడ్డి నర్సిముల్ లక్ష్మణ్,యం రమేష్ మారాజు కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితర నాయకులు.

## గుండె పోటుతో రిపోర్టర్ మృతి



చౌడపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 18: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన సూర్య దినపత్రిక రిపోర్టర్ ఉదయ్ గత నాలుగు సంవత్సరాల నుంచి చౌడాపూర్ మండల కేంద్రంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ గా పనిచేసేవారు.ఆదివారం తెల్లవారు జామున ఆక స్మికంగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.ప్రజల మ ధ్యలో ఉండి ప్రజలకు ఎన్నో మంచి సేవలు అందించి ఇక లేర ని విషయం తెలిసేసరికి గ్రామస్తులు బంధు మిత్రులు ఒక్క సారిగా జీర్ణించుకోలేకపోయారు.విషయం తెలుసుకున్న చౌడా పూర్ మండల తాసిల్దార్ ప్రభులు వెంటనే గిద్దవరి లింగప్ప ద్వారా అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సా యం అందించారు.అలాగే చౌడపూర్ మండల సూర్య దినపత్రి క రిపోర్టర్ ఉదయ్ గుండెపోటుతో మరణించడంతో వికారా బాద్ జిల్లా సూర్య దినపత్రికలో పని చేస్తున్న జిల్లా రిపోర్టర్స్ అందరూ కలిసి 11,500 రూపాయలు అదే విధంగా టీయూ డబ్ల్యూజేఐజేయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయ లను జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,జిల్లా కోశాధికారి,సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి రాఘవేందర్ అధ్వర్యంలో ఉదయ్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఆర్.ఎస్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి చౌడాపూర్ మండల సూర్య దినపత్రిక రిపోర్టర్ ఉదయ్ ఆకస్మిక గుండెపోటుతో మరణించడంతో అందుబాటులో లేకున్నా తన కార్యకర్తల ద్వారా 10,000 రూపాయలు అంతక్రియల కోసం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటి రిపోర్టర్లు గ్రామస్తులు బంధుమిత్రులు అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు తెలిపారు.

## మై హోమ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మై హోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మఠంపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామము లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల క్రింద ప్రతీ ఏటా పరిసర గ్రామాల యందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈ వైద్య శిబిరం నందు అధిక రక్తపోటు,మధుమేహం,గుండె మూత్రపిండములు మరియు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల కు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పరిసర గ్రామాల అభివృద్ధికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరము నందు సుమారు 650 మంది స్థానిక ప్రజలకు ఉచితంగా పరీక్ష చేసి మందులు అందజేసినట్లు అలాగే వైద్య బృందం డాక్టర్ అశోక్ కుమార్ యం.డి (జనరల్ మెడిసిన్),డాక్టర్ సౌజన్య, గైనకాలజిస్ట్,డాక్టర్ పార్థు (పిడియాట్రిక్) పాల్గొన్నట్టు సంస్థ వైద్య అధికారి డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ సైదారాణి, వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ కృష్ణవేణి నరేష్,మాజీ జడ్పీటీసీ సింగారపు అరుణ సైదులు,కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి,సంస్థ అడ్వైజర్ జగన్నాధ రావు,ఏజియం శ్రీనివాస్,హెల్త్ ఆఫీసర్ శ్రీను పాల్గొన్నారు.

### విద్యార్థులలో సృజనాత్మక
## తను వెలికితీసేందుకె ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్





**కొండ మల్లేపల్లి ఫిబ్రవరి18 (ప్రజా జ్యోతి)** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ,నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధోశక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపోందుంచుకోవాలని, విజ్ఞాన వంతులుగా, మేధావులుగా తయ్యారవలని, విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు, అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలని సమాజాన్ని అధ్యయనం చేయాలని ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామవత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. పరీక్షా నిర్వహణకు సహకరించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కట్ట వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు స్పందన, అంజలి, అంకిత ,రాము, దేవరాజ్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లి జ్ఞాపకార్థం పేదల కోసం ఉచిత వైద్య
## శిబిరం ఏర్పాటు అభినందనీయం - ఎమ్మెల్యే బీఎల్ఆర్





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18, ( ప్రజా జ్యోతి ):** కన్నతల్లి పై మమకారం, పేదలకు సేవ చేయాలనే తపన తో ఆమె మరణించినా ఆమె జ్ఞాపకార్థం పేదల కోసం ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ( బత్తుల లక్ష్మారెడ్డి )అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కప్పల మట్టమ్మ జ్ఞాపకార్థం కుమారుడు సనత్ కుమార్ గౌడ్ స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలన్నారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తుడి అశోక్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ లు నాగునాయక్,జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి,నాగిరెడ్డి వెంకటరెడ్డి,దుర్గాప్రసాద్,చెరుకూరి కోటేశ్వరావు, చలమల్ల రామకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అక్రమాలను కట్టడి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తాం..!

– నూతన డీఎస్పీని కలిసి అభినందించిన ఎమ్మెల్యే బీ ఎల్ఆర్





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18, ( ప్రజా జ్యోతి ):** మిర్యాలగూడ నియోజకవర్గంలో జరుగుతున్న దొంగతనాలను, అక్రమదందాలను కట్టడి చేసేందుకు ప్రభుత్వ పరంగా తమ పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దొంగతనాలు, అక్రమ పిడిఎస్ ఇసుక, రవాణా, విచ్చలవిడిగా పేకాట, బెట్టింగ్ ముఖ్యంగా గంజాయి అమ్మకాలు అక్రమ రవాణాపై పూర్తిగా దృష్టి సారించాలని, కట్టడి చేయాలని కోరారు. ఇటీవల మిర్యాలగూడ పట్టణంలో నువ్వు నాకు మీసాలు రాని మైనర్లు సైతం గంజాయి మత్తులో పడి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని, గంజాయికి బానిసలుగా మారిపోతున్నారని ఇది అనేక కుటుంబాలలో చిచ్చు పెడుతుందని అన్నారు. చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయి, డ్రగ్స్ వినియోగంపై, వారికి సహకరించే వారిపై ఉక్కు పాదం మోపి అణచివేయాలని కోరారు. పోలీసులు తీసుకునే కఠిన చర్యలకు తమ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగు నాయక్, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు చౌగాని వెంకటేష్ గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన
## దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



**కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** పెండ్లిపాకాల గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్ ద్వితీయ కుమారులు సాయి కృష్ణ యాదవ్ – శ్రీలత వివాహ కార్యక్రమం కొండమల్లేపల్లి పట్టణంలోని కెఎంఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుక కు దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు దూదిపాల వేణుధార్ రెడ్డి, సిరాజ్ ఖాన్, వేమాన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, జాలే నరసింహా రెడ్డి, ఆలంపల్లి నరసింహా, హరికృష్ణ, బొడ్డుపల్లి సైదులు, ముక్కమల్ల వెంకటయ్య,మంగ్య నాయక్, చందు నాయక్, ఎల్లయ్య, గోవర్ధన్ రెడ్డి, శ్రీరాములు, నాగరాజు, పాక అనిల్ యాదవ్,ఎండీ ఖదీర్,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**మునుగోడు ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి):** మునుగోడు మండల కేంద్రం స్థానిక కమ్మగూడెం మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో వార్షికోత్సవం ఉత్సవాలు శనివారం రోజు రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ కత్తుల శంకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక,అమ్మాయిల టైక్వాండో ఫీట్స్, కార్యక్రమాలను తిలకించి, తరగతుల వారీగా మొదటి,ద్వితీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యను అలవర్చుకుంటే అసాధ్యం కానిది సైతం సుసాధ్యం చేసుకోవచ్చని విద్యార్థినిలకు సూచన చేశారు,చదువనేది ఎవరి సొత్తు కాదు చదువుకుంటే భవిష్యత్తులో అత్యున్నతమైన స్థానానికి చేరుకోవచ్చని ఉదాహరణగా నల్లగొండ జిల్లాలో కలెక్టర్గా మరియు ఎస్పీగా బాధ్యతలు వహిస్తున్న ఇద్దరూకూడా మహిళలేనని,కష్టపడి చదివితే ఏస్తానానికైనా చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానక చర్చి ఫాదర్ ధనరాజ్,పాఠశాల టైక్వాండో మాస్టర్ ప్రణీత్, అధ్యాపక బృందం విద్యార్థినిలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదివితే మెరుగైన ఫలితాలు

– ఎస్ఎఫ్ఐ



**భుదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు పరీక్షలపై ఎవరు కూడా అధైర్య పడొద్దు అని ఒక ప్రణాళిక బద్ధంగా చదివితే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగాదేవి సాయినాథ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సుద్దగోని పరమేశ్వర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగాదేవి సాయినాథ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మానసికంగా దృఢంగా పరీక్షలకు ఎలా సిద్ధం అయ్యారో తెలుసుకోవడం కోసమే ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీలకంఠం శివ అజయ్ నందు శశిధర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తేజ విద్యాలయు ' మాతోట కార్యక్రమం ' విద్యార్థులకు ఆదర్శం

రైతుబడి రాజేందర్ రెడ్డి





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):** కోదాడ తేజ విద్యాలయవిద్యార్థులు వినూత్నంగా సాగుచేస్తున్న “మా తోట “ కార్యక్రమాన్ని ప్రముఖ యూట్యూబర్ రైతుబడి రాజేందర్ రెడ్డి ఆదివారం సందర్శించడం జరిగింది. తేజ విద్యార్థులు పాఠశాల జీవ శాస్త్ర విద్యలో భాగంగా మొక్కల పెంపకం , పర్యావరణం , సేంద్రియ వ్యవసాయ విధానాల మీద అవగాహన పెంచడం కోసం మాతోట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా వినూత్న వ్యవసాయ విధానాలను తన యూట్యూబ్ ఛానల్ “ రైతుబడి “ ద్వారా అందిస్తూ 13 లక్షల వీక్షకులను పొందిన జూలకంటి రాజేందర్ రెడ్డిని విద్యార్థులతో ముఖా ముఖి చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల లోనే ఒక ఎకరం విస్తీర్ణంలో ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయించడం జరుగుతుంది. వివిధ రకాల పంటలను విద్యార్థులకు పరిచయం చేయడం , విత్తనాలను సేకరించడం, భద్రపరచడం, మడులు తయారు చేయడం, పాత వస్త్రాలతో మల్చింగ్ చేయడం, జీవామృతం తయారీ, పంట మార్పిడి విధానం , నీరు పొదుపుగా వాడటం వంటి అనేక విధానాలను పాటించడాన్ని రాజేందర్ రెడ్డి చూసి విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించడం జరిగింది విద్యార్థులతో ముఖా ముఖి చర్చలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ప్రతి పాఠశాలలోను పిల్లలకు ఈ తరహా ప్రకృతి పాఠాలను చదువుల్లో భాగంగా చేయాలని చెపుతూ ఇక్కడ నిర్వహించే ‘మాతోట’ కార్యక్రమం అన్ని పాఠశాలలకు , విద్యార్థులకు ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయ మాతోట నిర్వాహకుడు గొబ్బి నాగేశ్వరరావు, జీవ శాస్త్ర అధ్యాపకులు మాదురి శ్రీనివాస్ , ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మంత్రి ప్రగడ వేణుగోపాలరావు పాల్గొన్నారు.





### యూత్ కాంగ్రెస్
## గ్రామ కమిటీ ఎన్నిక



**నాగారం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి.** నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగూరి నరేష్ ప్రధాన కార్యదర్శిగా గోద దాటి సైదులు ఎన్నికైనట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన లింగస్వామి కారుపోతుల. నరేష్ కార్యదర్శిగా కొడారి నరేష్ సహాయ కార్యదర్శిగా బొట్టు మధు కోశాధికారిగా కొండ నరేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా వంగూరు కుమారులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రోడ్డు భవనల శాఖ మాత్యులు కోమటి వెంకటరెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్నకి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు కి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతా రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్య కి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు..

## అమ్మకానికి అసైన్డ్ భూములు

- రాత్రికి రాత్రే నాటిన ఫెంచింగ్ కడీలు
- అమ్మింది ఎవరు? కొన్నది ఎవరు ?
- ప్రభుత్వ భూములను కూడా వదలని రియల్టర్లు



**చింతపల్లి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** భూమిలేని కూలీలకు గుర్తించి సేద్యం చేసుకొని బ్రతకాలని గతంలో ఉన్న ప్రభుత్వాలు ప్రభుత్వ భూములను పంపిణీ చేశారు. నాటి నుండి లావన పట్టాలు పొందిన రైతులు బీడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భూమి లేని పేదలకు సాగు లేదా నివాస అవసరాల కోసం ప్రభుత్వ భూమిని పంపిణీ చేశారు. చింతపల్లి మండలం తీర్మాలపురం గ్రామం చివర్లో ఉన్న సర్వే నంబర్ 11 లో మొత్తం 19 ఎకరాలకు పై చిలుక ప్రభుత్వ లావన పట్టలున్నాయి. అయితే ఈ బంజారా భూముల్లో దాదాపు 50 సంవత్సరాలకు పైగా రైతులు సెద్యం చేసుకుంటూ జీవినం సాగిస్తున్నారు. కానీ ఒక్కసారిగా భూముల రేట్లు రావడంతో ప్రభుత్వ భూములు కూడా కొనుగోలు చేస్తున్నారు. సర్వే నంబర్ 11 లో అసైన్డ్ మెంట్ పట్టాలు కలిగిన భూములను ప్రొహిభిషన్ ఆఫ్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ 1977 కి విరుద్ధంగా కొనుగోలు చేస్తున్నారు. వారసత్వంగా వచ్చే భూములను ఇతరులకు ఎలా విక్రయిస్తారని గ్రామంలో మండలంలోని గుసగుసలు వినిపిస్తున్నాయి. సీసీఎల్ఏ రికార్డుల్లో అసైన్డ్ భూములుగా స్పష్టంగా ఉన్నప్పటికీ అవి ఎలా అమ్మకానికి పెడతారని కొందరు స్థానికి రైతులు మండిపడ్డారు. తీర్మాలపురం గ్రామానికి చెందిన చెట్టిపల్లి పెద్ద నర్సింహా అనే రైతుకు 11 సర్వే నంబర్ లో 3 ఎకరాలు అసైన్డ్ పట్టా భూమి ఉంది. పెద్ద నర్సింహా తన భార్య చనిపోవడంతో నర్సింహా మనవడు ముదిగొండ రాజధాస్ మీదికి 3 ఎకరాల లావన పట్టా భూమి బదిలీ చేసుకున్నాడు. దీంతో ఎలాంటి సేద్యం చేయకుండా ఆ భూమికి ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టాడు. దీంతో కొనుగోలు చేసిన సదరు వ్యక్తులు భూమి చుట్టూ రాత్రికి రాత్రే కడిలు నాటడంతో విషయం గుట్టురట్టయింది. స్థానికంగా ఉన్న రైతులకు భూమి కొలతల్లో ఎచ్చు తగ్గులు ఉండటంతో పాటు బాట సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యపై మండల రెవెన్యూ అధికారులకు కూడా పిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. అధికారులు సైలెంట్ గా ఉండటానికి కారణమెంటా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసైన్డ్ భూముల కొనుగోలు 1977 నిషేధిత చట్టం దృష్టిలో పెట్టుకొని సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నారు.

### పరీక్షల ఒత్తిడి పోగొట్టేందుకు టాలెంట్ టెస్టు
## ఉపయోగ పడుతుంది: ఎస్సై ఇరుగు రవికుమార్





**దామరచర్ల, ఫిబ్రవరి 18, ( ప్రజా జ్యోతి ):** పదవ తరగతి విద్యార్థులలో పరీక్షల భయం పోగొట్టేందుకు టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పరీక్షను దామరచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎసై ప్రశ్న పత్రాలు విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రతిభా పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న,శ్రీను నాయక్,వినోద్ నాయక్, పాప నాయక్, దయానంద్,బాలు,చంద్రశేఖర్, జాన్, సత్యనారాయణ, సందీప్, చిరు, పవన్, నరసింహా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పాస్టర్ ప్రవీణ్ కుమార్ ఎన్నిక



(ప్రజా జ్యోతి నందిపేట్) నందిపేట్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆంధ్రనగర్ లోని కరుణామయ చర్చిలో ఆదివారం ఎన్నుకోన్నారు... పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా పాస్టర్ %ు%. ప్రవీణ్ కుమార్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... ఉపాధ్యక్షులుగా పాస్టర్ ప్రశాంత్ రాజ్, కార్యదర్శి గా పాస్టర్ శౌరిబాబు, సంయుక్త కార్యదర్శి గా రెవరెండ్ %దీ%. కృపాకర్, కోశాధికారిగా పాస్టర్ రవి విల్సన్, అసోసియేట్ కార్యదర్శి గా %వా%.సాగర్, ముఖ్య సలహాదారులుగా పాస్టర్ సల్మాన్ జాషువా, పాస్టర్ %ఖ%. పీటర్ ఎన్నుకోబడ్డారు.

### ఇస్లాం ఆవశ్యకతను
## పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించాలి



రుద్రూర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : ఇస్లాం ఆవశ్యకతను పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించాలని మజీద్ సదర్ మమ్మద్ ఇమ్రాన్ ఖాద్రి అన్నారు. ఆదిమైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ వద్ద రుద్రూర్ మండల కేంద్రంలో ఉన్న మూడు మజీద్ లలో ఉన్న సుమారు 200 మంది బాలబాలికలకు నాత్, తక్రిర్ లపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ ఖాద్రి మాట్లాడుతూ.. ఇస్లాం ఆవశ్యకతను పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించినట్లయితే వారిలో ప్రేమ, కరుణ, దయలతో జీవనం సాగిస్తారని తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షర్ఫుద్దీన్, తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముల్తాని, డివిజన్ స్పోక్ పర్సన్ ఇర్ఫాన్,అక్బర్ నగర్ మజీద్ సదర్ షేక్ మొహమ్మద్,అబ్దుల్ రహీం, ఇమామ్ ముఫ్తీ నవీద్ రజా,ముఫ్తీ రషీద్ రజా, మౌలానా ఖమురుద్దిన్ రాజ్వి, హైమద్ రజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం
### ప్రముఖ వ్యాపారవేత్త ఆస్పత్వార్ అశోక్ సెట్





బిచ్కుంద ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) ప్రజాసేవకే నా జీవితం అంకితం అని కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆస్పత్వార్ అశోక్ సెట్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శేష జీవితాన్ని ప్రజాక్షేత్రం లోనే గడపాలని ప్రజాసేవ కే తన జీవితాన్ని అంకితం చేస్తున్నానని ప్రముఖ వ్యాపారవేత్త అస్పత్వర్ అశోక్ సెట్ స్పష్టం చేశారు. బిచ్కుంద గ్రామంలోని మొత్తం పరిస్థితులను గమనిస్తున్నానని అవినీతి రహిత బిచ్కుందగా తీర్చిదిద్దాలి అన్నదే తమ ధ్యేయం అని అన్నారు. గత పాలకుల హాయంలో జరిగిన అవినీతి, అక్రమాలు అన్నింటిని ప్రజలు చూస్తున్నారన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, పిల్లల్ని స్కూలుకు కూడా పంపించలేని జీవితాలు గ్రామంలో కోకొల్లలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ, అసమ్మతి, ప్రతిపక్ష పార్టీ ,నాయకులు ఎన్నికలు వస్తున్నాయంటే సీటు మీద ఉన్న ప్రేమ ప్రజల సమస్య మీద కనిపించడం లేదని విమర్శించారు. బిచ్కుంద సమస్యలపై గళమెత్తే నాయకుడే కరువయ్యారన్నారు. బిచ్కుందలో కొత్త తరాన్ని, యువత కోరుకుంటున్నారని.. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో నేను బిచ్కుంద నుంచి పోటీ చేస్తానని గత ఎన్నికలలో పరాజయం పొందినప్పటికీ నీ ప్రజా తీర్పు ను గౌరవిస్తున్నమని ఈ సారి ఎన్నికలలో ప్రజలూ ఆశీర్వదిస్తే అభివృద్దే ధ్యేయాంగ పనిచేస్తామని అందుకోసం ప్రతి ఒక్కరూ తనను ఆదరించాలని కోరారు.

**బిచ్కుందలో పలు సేవా కార్యక్రమాలు**

మానిక్ రావు సేవా ట్రస్ట్ ద్వారా అస్పత్వర్ అశోక్ సెట్ వేసవికాలంలో నీటి సరఫరా లేని కాలనీలలో నీటి సరఫరా తో పాటు పశువుల తొట్టెలలో నీటిని నింపి మూగజీవాల దాహార్తి నీ తీర్చే ఏర్పాటు చేశారు అలాగే బిచ్కుంద లోని ఓ ప్రముఖ ఆలయానికి అధ్యక్షత వహించి తన హాయంలో ఇరవై ఐదు లక్షల మిగులు బడ్జెట్ తో ఆలయ ఆర్థిక పరిస్థితికి గట్టి పునాదులు వేశారు.

**ధనంపై వ్యామోహం లేదు**

సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి జీవన ప్రయాణం ప్రారంభం అయినప్పటికినీ అంచేలంచలుగా ఎదుగుతూ భగవంతుని దీవెనలతో ఆర్థికపరంగా మెరుగైన కుటుంబంగా స్తిరపడ్డమని జీవితంలో దేని పైన ఆశలు లేవని ప్రజలు ఆశీర్వదిస్తే శేష జీవితం ప్రజాసేవకే అంకితం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

# తమ ఇబ్బందులు పట్టించుకోండి సారూ..
### బట్టిలపై పర్యవేక్షణ కరువు



బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 18 బాన్సువాడ నియోజకవర్గం, జుక్కల్ నియోజకవర్గం లో రోడ్డుకు ఇరువైపులా ఇటుక బట్టీలు ఇష్టానుసారంగా వెలిశాయని,హొవాటి ద్వారా వచ్చే కాలుష్యం,హొదుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నామని,హొవాటిని ఎప్పుడు తొలగిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.హొఇటుక బట్టీల్లో వచ్చే కాలుష్యం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నామన్నారు.హొఇప్పటికైనాహొ ఇటుక బట్టిలను రోడ్డు పక్క తొలగించేలా సంబంధిత శాఖ అధికారులు,హొప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పన్నులు కట్టకపోయినా బట్టీల కొనసాగింపు..**

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రధాన రహదారి పక్కన పలు ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. బట్టీల వారు తమహొబతుకుదెరువుకు వేం అడ్డుకాదని,హొఅయితే రోడ్డుకు ఆనుకుని ఇటుక బట్టీలు ఉంటేహొతమకు ఇబ్బంది అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు బట్టీల నిర్వహకులు కరెంట్హొఅనుమతి లేకుండా యధేచ్ఛగా వాడుతున్నారనే ఆరోపణలుఉన్నాయి. అదేవిధంగా నాలా అనుమతి తీసుకోకుండా, అనుమతులు లేకుండా కపల రవాణా చేయడం నిబంధనలను విరుద్ధంగా బట్టీలను కాలుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## తిమ్మాపూర్ గ్రామ విహెచ్ పీ నూతన కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డి ఫిబ్రవరి- 18(ప్రజా జ్యోతి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా సంయోజక్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ జరంగ్ దళ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆ కమిటీ సభ్యులు వినోద్ కుమార్ అన్నారు. అధ్యక్షులు చిమ్మ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దుంపల నాగరాజు,కార్యదర్శిగా చేపట్టి నరేశ్, సహాయకార్యదర్శిగా శాతం నాగేందర్, సంయోజక్ చిమ్మ విజయ్, సహాసంయోజక్ హెూటల్ అరుణ్, గోరక్ష ప్రముక్, మామిడి జీవన్, బలోపసన్ శ్రీరామ్ విద్యార్థి ప్రముక్ చిమ్మ భాను, సురక్ష ప్రముక్, భారత్ సప్త ఎక్ మిలన్, జ్ఞానేశ్వర్ ,సేవా ప్రముక్, మామిడి అరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైందవ ధర్మం పట్ల జరిగే అక్రమాలు దాడులను లవ్ జిహాద్ మత ప్రచారాల వంటి దృష్టపచారాలు జరగకుండా చూడాలని కమిటీ సభ్యులు రాహుల్, దయాకర్, మోహన్ తెలిపారు.

## సీసీరోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



మహమ్మద్ నగర్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి మహమ్మద్ నగర్ మండలం నర్వ గ్రామంలో పలు కాలనీలలో సిసి రోడ్ నిర్మాణం ప్రారంభ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ.. జుక్క ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పలు కాలని సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారని మారుమూల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పనిచేస్తున్నారని ప్రతి ఊరు ఇలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తారని జుక్కల్ నియోజకవర్గనీ అభివృద్ధి చేస్తారని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి జయప్రదీప్, జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు లోక్యానాయక్, యూత్ అధ్యక్షుడు మల్లయ్య, ఆకాష్, రమేష్, భూమా గౌడ్, శివ, మురళి, నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మిస్సింగ్ కేసు నమోదు

(ప్రజా జ్యోతి ఫిబ్రవరి18/ తలకొండపల్లి)



ఫిర్యాదుదారుడు చెవిటి కుమార్ తండ్రి జంగయ్య వయసు 43 సంవత్సరాలు కులము మాదిగ వృత్తి మేస్త్రి పని గ్రామం పడకల్ తలకొండపల్లి మండలం వారి తల్లిదండ్రులకు ఇద్దరు మగ సంతానము, వారి తమ్ముడు రవి వయసు 30 సంవత్సరాలు వృత్తి పెట్రోల్ బంకులో వర్కర్ గత కొన్ని రోజుల నుంచి ఫిర్యాదుదారుడి తల్లి ఆరోగ్యం బాగాలేనందున రవి వారి అమ్మతో పాటే పడకల్ లో ఉండేవాడు వారం రోజుల క్రితం రవికి పెళ్లి చేయాలని పెళ్లి సంబంధం చూసి 14. 02.2024 నాడు సాయంత్రం 04.00 గంటలకు పెళ్లి సంబంధం మాట్లాడాలని ఫిర్యాదుదారుడు ఇంటికి రాగా తన తమ్ముడు రవి బయటికి వెళ్లి వస్తాను అని చెప్పి ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఇంటికి రాకుండా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఉన్నాడు ఇట్టి విషయంలో ఫిర్యాదారుడు తన తమ్ముడు కుమార్ ఆచూకీ కోసం పరిసర గ్రామాలలో బంధువుల ఇళ్లల్లో తన తమ్ముడి ఆచూకీ కోసం దొరకనందున ఈరోజు పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది

## ఘనంగా సెయింట్ గ్రిగోరియన్ బాలగ్రామ్ వార్షికోత్సవం
### - పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం వారికి అన్ని విధాలుగా ఆర్థికంగా సహకారం అందిస్తూనే పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి సెయింట్ గ్రిగోరియస్ బాలగ్రామ్ అందిస్తున్న సేవలు అభినందించదగినవని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలో తక్కల్లపల్లి తండా సమీపంలో ఆదివారం సెయింట్ గ్రిగోరియస్ బాల గ్రామ్ లో 39వ వార్షికోత్సవాలను ఆ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద పిల్లలు, నిరుపేదలు, అనాథ పిల్లలను ఎంచుకొని వారికి విద్యను అందించడంతోపాటు వారి అభివృద్ధికి తోడ్పడుతున్న సేవలు కొనియాడదగినదని అన్నారు. పేద పిల్లల అభ్యున్నతి కోసం తమ సేవలను మరింత విస్తృతం చేయాలని ఈ దిశగా బాల గ్రామ్ సంస్థకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో బాల గ్రామ్ నిర్వాహకులతో పాటు, ఎంపీడీవో నరేందర్ రెడ్డి సిఐ శంకర్ కుమార్, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, అంగోత్ వెంకటేష్ నాయక్, మాజీ సర్పంచ్ సంతోష, నాయకులు అరవింద్ నాయక్, ముచ్చర్ల సంపత్ తోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మెడల్స్ సాధించడం అభినందనీయం
### - సీనియర్ కరాటే మాస్టర్ జోగు రాజశేఖర్
### - కరాటేలో ఉత్తమ ప్రతిభ.. విద్యార్థులకు మెడల్స్



యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): నిరంతర సాధన పట్టుదల వల్లే ఎంచుకున్న రంగాల్లో లక్ష్యాలు సిద్ధిస్తాయని సీనియర్ మాస్టర్, పయోనీర్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ జోగు రాజశేఖర్ అన్నారు. సీనియర్ మాస్టర్లు రాజశేఖర్, రోజా ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈనెల 11న సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభ నైపుణ్యాలతో అద్భుతమైన కరాటేను ప్రదర్శించడంతో వారికి 4 గోల్డ్, 3 సిల్వర్, 3 బ్రోంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఆదివారం కరాటే మాస్టర్లు రాజశేఖర్, రోజా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే వ్యాయామ సాధనతో పటిష్టమైన దేహదారుఢ్యం కలిగి ఉంటారని అన్నారు. విద్యార్థులు మెడల్స్ సాధించడం గౌరవంగా ఉందని తల్లిదండ్రులు తమ సంతోషం వ్యక్తం చేశారని మాస్టర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ జన్మ ఉత్తమమైనది
### - తొగుట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18. అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ చాలా ఉత్తమమైనదని శ్రీ తొగుట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి స్వప్నలోక్ కాలనీకి చెందిన శ్రీ వెంకటేశ్వర శర్మ పూజారి ఇంట్లో స్వామివారి పాదపూజ జరిగిన సందర్భంగా అనుగ్రహ భాషణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మల్లో మానవ జన్మ ఉత్తమమైనదని కావున ఈ జన్మలో దైవ నామస్మరణ చేసి జన్మను సార్ధకం చేసుకోవాలని సూచించారు. తోటి మానవుడిని భగవత్ స్వరూపంగా భావించాలని, ఈర్ష్యా - ద్వేషాలు వదిలేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల వారు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బరంగ్ ఏడ్గికి సద్గురు మహాదేవ్ స్వామి (గుడిమేట్) మహారాజ్ రాక

బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 18 కామారెడ్డి జిల్లా బీర్కూర్



మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి సోమవారం సద్గురు మహాదేవ్ స్వామి (గుడిమేట్ మహారాజ్ విచేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ సేన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి సందర్భంగా గ్రామంలో నుండి డాబా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల, గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

## నేడు దోమకొండలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా దోమకొండ , 18 ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి) . దోమకొండ మండల కేంద్రంలో ఈనెల 19వ తేదీన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు స్థానిక చత్రపతి శివాజీ సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేడుకల సందర్భంగా అదేరోజు గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు , నాయకులు, గ్రామ పెద్దలు , యూత్ యువత సభ్యులు అధిక సంఖ్యలో సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పత్తి మిల్లులో బడి ఈడు పిల్లలు !
### - పర్యవేక్షించని పట్టించుకోని విద్యాశాఖ
### - అమలుకు నోచుకోని 2009 విద్యాహక్కు చట్టం


మునిపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) బడుల్లో ఉండాల్సిన బడిడు పిల్లలు పత్తి మిల్లులో కనిపిస్తున్నారు. పలక బలపం పట్టి అక్షరాలు నేర్వాల్సిన పిల్లలు పిల్లలు పత్తి మిల్లులో ఆడుకుంటున్నారు. పాఠశాలకు తీసుకెళ్లి విద్యాబుద్ధి నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థికారులు నిర్లక్ష్యంలో నిద్రపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే :-మునిపల్లి మండల పరిధిలోని కంకల్ మేళా సంఘం శివారులో గల మూడు పత్తి మిల్లులు ఇవి గత డిసెంబర్ మొదలుకొని మార్చి వరకు కొనసాగుతాయి.పత్తి మిల్లులో వివిధ రకాల పనులు చేయడానికి కూలీలను మిల్లుల నిర్వాహకులు రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో కూ లీలు ప్రతి సంవత్సరము ఇక్కడికి వలస వస్తుంటారు. వారి వెంటే వారి బాలబాలికలు కూడా వస్తుంటారు. కూలీలకు మాత్రం తగు వసతులకు పత్తి మిల్లుల నిర్వాహకులు ఏర్పాటు చేస్తుంటారు. బడీడు పిల్లలు బడికి వెళ్లకుండా మిల్లుల సమీపంలోనే ఆడుకుంటున్నారు. వారందరూ ఈ రోడ్డు వెంట వెళ్లే వారందరికీ కనిపిస్తుంటారు. కానీ ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డు మీదుగా రైకోడు మునిపల్లి మండలాల పరిధిలోని గ్రామాల పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులు నిత్యం వెళుతూ ఉంటారు. వారైనా గుర్తించలేదా! మండల పరిధిలోని కంకల్ మేళ సంఘం అంతారం పెద్ద చేల్మెడ గ్రామాలలో గల ఉన్నత పాఠశాలలు కేవలం ఒకటి రెండు మూడు కిలోమీటర్ల సమీపం దూరంలోనే ఉన్నాయి. అయినా ఎవరు పట్టించుకోవటం లేదు. సంబంధిత విద్యాధికారులు కూడా పట్టించుకోకపోవడం వారి విధుల్లో నిర్లక్ష్యానికి నిదర్శనం.

## శ్రీ పురం గోశాల నిర్మాణానికి విరాళం అందజేత



మర్కూక్ ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలోని శ్రీ పురం లో గోశాల నిర్మాణానికి ఆర్య వైశ్య నాయకులు పురోహితులకు శ్రీనివాస్ శర్మ కు ఆదివారం 5,10,116 రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ట్రెజరర్ నాగేందర్ మాట్లాడుతూ ముక్కోటి దేవతలు కొలువుండే గోవును ప్రతి ఒక్కరూ పూజించాలని గోవును పూజించడం వల్ల అంతా మంచి జరుగుతుందని ఇక్కడ గోవుల కోసం గోశాల నిర్మాణానికి విరాళం అందజేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేందర్, గాలయ్య, అభిలాష్, చంద్ర మౌళి,గోశాల చిట్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు గుడిసె గడ్డివాములు దగ్ధం



రాయపోల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు బావి వద్ద గుడిసె, గడ్డివాములు దగ్ధమైన సంఘటన రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన చెట్టే దావీద్ తన వ్యవసాయ పొలం వద్ద గుడిసె వేసుకున్నాడు. గుడిసెలో ఇటీవల కొనుగోలు చేసిన రెండు పైపు బెండలు, డ్రిప్పు పైపులు, విద్యుత్ పైపూలతో సహా ఇతర వస్తువులన్నీ కాలిపోయాయి. పక్కనున్న 100 గడ్డిమోపుల వాము కాలిపోయాయి. దీంతో 30 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.

## దౌల్తాబాద్ మండల అభివృద్ధికి నిధులు మంజూరు

- టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్



దౌల్తాబాద్/ రాయపోల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మండల పరిధిలోని గ్రామాలల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం 45 లక్షలు ఉపాధి హామీ నిధులు,జీపీ బిల్డింగ్స్,కమ్యూనిటీ హాళ్ల పెండిగ్ పనుల నిమిత్తం 44 లక్షలు ఎస్డీఫ్ నిధులు మంజూరు అయ్యాయని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్ తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధి కార్యకలాపాల కోసం పరిపాలనా అను మతిని పొంది ప్రత్యేక అభివృద్ధి నిధి పథకం కింద మండల పరిధిలో ఆరు అభివృద్ధి పనులను చేపట్టేందుకు 44 లక్షలు మంజూరు చేయ డం హర్షించదగ్గ విషయమన్నారు. మొదటి ప్రాధాన్యత గా ఎన్నో ఏళ్లు గా కోనాపూర్ లో పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం 7 లక్షలు, బీసి కమ్యూనిటీకి హాల్ కోసం 5 లక్షలు, దౌల్తాబాద్ మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 10 లక్షలు, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 7 లక్షలు, ముత్యంపేట గ్రామంలో అసంపూర్తి ఉన్న గ్రామ పంచాయతీ భవనం కోసం 5 లక్షలు, గొడుగుపల్లి గ్రామంలో రెడ్డి సంఘం భవనం కోసం 10 లక్షలు మంజూరు అయ్యాయని నిధుల మంజూ రకు కోసం కృషి చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీన్ హిల్స్ కాలనీ అధ్యక్షుడిగా దశరథ రెడ్డి ఎన్నిక



మౌలాలి, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షు డిగా ఎలిమినేని దశరథ రెడ్డి ఎన్నికైనారు. ఆదివా రం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు జరి గాయి. ఈ ఎన్నికల్లో దశరథ రెడ్డి తన సమీప ప్రత్యర్థి వి.శ్రీనివాస్ పై గెలుపొందారు. అదే విధంగా కాలనీ ప్రధాన కార్యదర్శిగా గుమ్మా వెంకటేశ్వర్లు, కోశాధికా రిగా వరగంటి భాస్కర్ లు ఎన్నికైనారు. ఎన్నికల ఇన్ ఛార్జ్ గా వికార్ అహ్మద్, కమిటీ సభ్యులు రమణ రాజు, సిహెచ్ వి సుబ్బా రావు,ఎంఎస్ ఆర్ ప్రసా ద్, తులసీ పటేల్ వ్యవహారించారు. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్వహిం చినందుకు కాలనీ వాసు లు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

* విద్యతోనే మార్పు సాధ్యం
* ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తాం
* రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మెదక్ ప్రజాజ్యోతి : పల్లెల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో టేక్మాల్ మండలం ఎల్లంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ఆదివారం శంకుస్థాపచేశారు.టేక్మాల్ మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా టేక్మాల్ మండలంలో పలు అభివృద్ధి సంక్షేమ పనులకు శంకుస్థాపన చేశారు .ఈ పర్యటనలో భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలో కేజీబీవీ స్కూల్ , మోడల్ స్కూల్, గురుకుల ఆశ్రమ పాఠశాలలో పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు గత 12 సంవత్సరాల క్రితం ప్రారంభించిన కేజీబీవీ పాఠశాల మోడల్ స్కూల్ భవనాల మరమ్మత్తుల కోసం, మౌలిక సదుపాయాల కోసం, స్కూల్ విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనా కల్పించడంలో గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు .కేజీబీవీ పాఠశాల భవనం మరమ్మతుల కోసం 70 లక్షల రూపాయల తో శంకుస్థాపన చేశారు, వీటితోపాటు అదనంగా పాఠశాల అభివృద్ధికి ఒక కోటి 50 లక్షల రూపాయల అదనపు నిధులను మంజూరు కు మంత్రి సానుకూలంగా స్పందించారు. మోడల్ స్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. అలాగే పాఠశాల అదనపు తరగతి గదులు మౌలిక సదుపాయాల కల్పనకు ప్లే గ్రౌండ్ కు ఒక కోటి 50 లక్షల రూపాయల అదనపు నిధుల కేటాయింపు కు మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు .అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు మరో 35 లక్షల రూపాయలు నిధుల మంజూరు కు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎల్లంపల్లి గ్రామ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. కీలక రంగాలైన విద్య వైద్య రంగాల్లో విధ్వంసం చేశారన్నారు. ఆందోల్ నియోజకవర్గం లో గత రెండు నెలల నుండి అన్ని కేజీబీవీ మోడల్ స్కూల్తో పాటు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. టేక్మాల్ మండలంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు టేక్మాల్ మండలం లోని లింక్ రోడ్లు ప్రధాన రోడ్లను అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేసినట్టుగా మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి సందర్భంగా వెల్లడించారు. ఇప్పటికే బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు వీటితో పాటు ఆరోగ్యశ్రీ పథకంలో సుమారు 18వందల రోగాలను నయం చేసే విధంగా 10 లక్షల రూపాయలతో ఉచిత వైద్యాన్ని, ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ విద్య వైద్యాన్ని ప్రతి పేదవారికి అందేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రి ప్రకటించారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య రోడ్ల నిర్మాణం వ్యవసాయానికి అవసరమైన సహకారాన్ని, పెన్షన్లను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ అంబ దాసు రాజేశ్వర్, ఏస్సీ ఏస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, డిఎం & హెచ్ ఓ చందు నాయక్, రవీందర్ రెడ్డి తహశీల్దార్,ప్రజా ప్రతినిదులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బ్లాక్ బెల్ట్ సాధించిన తండ్రి కూతురు



జహీరాబాద్, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతిన్యూస్) నియోజకవర్గ ఝరాసంగం మండల పరిధిలో జపాన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన కరాటే బెల్ టెస్ట్ లో ఝరాసంగంలోని మొట్టమొదటి విద్యార్థిని శ్వేత బ్లాక్ బెల్ట్ సంపాదించడం చాలా ఆనంద దాయకం. శ్వేత చాలా కష్టపడి కరాటేలో బ్లాక్ బెల్ట్ సంపాదించి అసోసియేషన్ చీఫ్ ఎగ్జామినర్స్ అండ్ ఫౌండర్, వచ్చిన అతిథులతో మంచి మన్ననాల్ పొంది బ్లాక్ బెల్ట్ సాధించి నందుకు శ్వేత కు అభినందన తెలియ జేశారు. అంతేకాకుండా శ్వేతా కరాటే నేర్పుతున్న మాస్టర్ సిద్దు స్వామి మాస్టర్ కాకుండా కన్నతండ్రి కూడా ఆయన కరాటే ప్రాక్టీస్ చేయబట్టి దాదాపుగా 32 సంవత్సరాలు గడుస్తున్నాయి. తాను 1993 లో బ్లాక్ బెల్ట్ జపాన్ కరెన్సీ చైర్మన్ గారైన సినీ తార సుమన్ తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్, సీనియర్ మాస్టర్ చందర్ శంకర్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ సంపాదించడం జరిగింది. తాను ప్రాక్టీస్ చేస్తూ పిల్లలు కూడా ఎంతో స్టాండర్డ్ గా తయారుచేసి తన కూతురిని కూడా బ్లాక్ బెల్ట్ చేయడాన్ని అందరు హర్షం వ్యక్తం చేశారు. సిద్దు స్వామి ఝరాసంగంలో ఒక మంచి కరాటే శిక్షకులు ఆయనే కరాటే విద్యతో పాటు యోగ వెయిట్ లాస్ శిక్షణ కూడా చాలామంది మహిళలకు ఇస్తున్నారు.

అలాంటి మంచి ఇన్స్ట్రక్టర్ జపాన్ కరా టే అసోసియేషన్లో ఉన్నందుకు సీనియర్ మాస్టర్స్ చందర్ అండ్ శంకర్ వారిని అభినందించారు.అలాగే ప్ర భుత్వ బాలికల పాఠశాలలో శిక్షణ ఇస్తూ బాలికలకు మంచి కరాటే విద్యను నేర్పిస్తున్నారు. అందరు కరాటే శిక్షకులు సి ద్దు స్వామిని ఇంకా అసోసియేషన్ వారు కోరారు. శ్వేత బ్లా క్ బెల్ట్ తీసుకున్న సీనియర్ మాస్టర్ శంకర్ చందర్ కూడా ఆమె ఇంకా ముందుకు పోవాలని ఇంటర్నేషనల్ ఛాంపియన్ కావాలని వారు కోరారు.

## మతోన్మాదుల ప్రోద్భలంతోనే జన్వాడ దళితులపై మూక దాడి

* పెత్తందారులపై హత్యానేరం ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి
* దళితుల పరామర్శను అడ్డుకున్న పోలీసులు
* దళితులకు రక్షణ కల్పించాలి




నారాయణ్ ఖేడ్ ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో ఆదివారం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు కోటారి నర్సింలు ఓ ప్రకటనలో మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామములో దళితుల రహదారి విషయంలో అగ్గిరాజేసిన మతోన్మాదులు ఒక పథకం ప్రకారం దళితులపైకి బీసీలను ఉసిగొల్పి దాడి చేసి గాయపరిచారని తక్షణమే పెత్తందారులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని.కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు రాష్ట్ర పోలీసుఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. జన్వాడ గ్రామములో గత కొంత కాలంగా బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ బీసీలలో హిందుత్వ విద్వేషాలు రెచ్చిగొట్టిన ఫలితంగానే మూకుమ్మడిగా జైశ్రీరాం అంటూ రాళ్లతో కర్రలతో దళిత వాడపై దాడి జరిగిందన్నారు.

12మంది దళితులకు తలలు పగలడం తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు దళిత వాడ చర్చి సమీపంలోని కాంపౌండ్ వాల్ విషయంలో పలుమార్లు గ్రామ సర్పంచ్ కు మొరపెట్టుకున్నారని అయిన వినకుండా దాని మీదుగా రోడ్ వేస్తున్న క్రమములో గ్రామపెత్తం దారులు గవిచర్ల నర్సిహ్మా, తలారి మైసయ్య కుమ్మరి శ్రీను గోపాల్ వెనుక సుమారు 100మంది దాడికి పాల్పడ్డారు.
సర్పంచ్ భూమి కాపాడుకొని దళితుల భూమిని రోడ్ కోసం వదిలిపెట్టాలని సర్పంచ్ యత్నాలను దళితులు అడ్డుకోవడంతో ఈ దాడి జరిగిందన్నారు. ఈ దాడిలో దళితులు రాజ్ కుమార్, కృష్ణ భిక్షపతి తలలకు బలమైన గాయాలయ్యాయి.దళితులపై హత్యాయత్నం చేశారని,తక్షణమే హత్యాయత్నం కేసు తో పాటు ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామములో దళితులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని చెప్పారు పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించాలన్నారు గాయాలపాలైన వారికి ప్రభుత్వం వైద్యం చేపించాలన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. దాడులకు గురైన దళితులపై కూడా అక్రమ కేసులు బనాయించారని పరస్పర దాడులుగా చిత్రీకరించడం సరికాదన్నారు తక్షణమే దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కోటారి గౌతం,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల కేంద్రమైన టేక్మాల్, పోగులంపల్లి, ఎల్లంపల్లి, వెంకటపూర్ తాండా, ఎల్లుపెట్, చంద్రుతాండ గ్రామాల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈరోజు మండలానికి దాదాపుగా పదహారు కోట్ల యాభై లక్షలకు పైగా అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ పనులు త్వరితగతిన పూర్తి చెయ్యడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రధానంగా మూడు అంశాలను అభివృద్ధి పథంలో ఉంచాలన్నది నా సంకల్పం ఒకటి విద్యా వైద్యం ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించాలని ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యాన్నించాలని రెండు త్రాగునీరు సమృద్ధిగా అందించాలని మూడు రోడ్ల నిర్మాణం చెయ్యాలని గడిచిన ఈ పది సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పనులే ఉన్నాయి. వాటికి కనీసం మరమ్మత్తులు కూడా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. టేక్మాల్ లో ఉన్న మోడల్ స్కూల్ కు యాభై లక్షలు మరియు గురుకులం పాఠశాలకు యాభై లక్షలు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. పాఠశాల యాజమాన్యం వారు స్కూలుకు అవసరమయ్యే ప్రహరి గోడ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ ,విద్యార్థులు కూర్చోవడానికి డోల్ డెస్క్ బెంచ్ లు , బీటీ రోడ్ నుంచి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు వెయ్యాలని వారు కోరగా వారు కొరినవన్ని నెరవేర్చే బాధ్యత నాది అని త్వరగా పూర్తిగా చేస్తానని అన్నారు . అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మోడల్ స్కూల్లో నిర్మించడం జరిగింది.అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ స్కూల్ కి గడిచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ స్కూలు కనీసం కిటికీ కూడా పెట్టించలేని పరిస్థితి ఏర్పడింది. స్కూల్ పిల్లలకి ఆడుకోవడానికి క్రీడా స్థలము లేదు కాబట్టి మోడల్ స్కూల్ కు కోటిన్నర గురుకులంకు కోటిన్నర కేటాయిస్తానని అన్నారు. పాఠశాల యాజమాన్యం అడిగినటువంటి అన్నింటిని త్వరగా పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అంతేకాకుండా మొత్తం మెదక్ జిల్లాలోనే రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా తయారైంది. వీటినీ కూడా త్వరలోనే బాగు చేస్తాము అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు ఇందులో మొట్టమొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని అమలు చేయడం జరిగింది , అలాగే ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి పది లక్షలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం జరిగింది. దాదాపుగా పద్దెనిమిది వందల రోగాలకు ఈ ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. కాబట్టి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్క పేదవానికి మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయం అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది గాని గురుకుల పాఠశాలలో డార్మెంట్స్ గాని డైనింగ్ హాల్స్ గాని బాత్రూమ్స్ గాని చాలా అధ్వానంగా ఉన్నాయి తెలంగాణ రాష్ట్రం వచ్చింది గానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా చేస్తుందని ఎప్పుడూ అనుకోలేదు అని అన్నారు. ఇందులో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు చూసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆనందపడ్డారు. పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ , ఎస్సి ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి , డియం మరియు హెచ్ఒ చందు నాయక్, అధికారులు, జడ్పిటిసి సర్వాణి సరోజ , మండల వైస్ ఎంపీపీ మంజుల, ఎంపిటిసి లు ,మరియుమండల కో ఆప్షన్ మెంబర్ మజార్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, సీనియర్ నాయకులు మాన్ కిషన్ సుబెదార్,సుధాకర్,విఠల్ గౌడ్, పాపయ్య,కిషోర్ , లక్ష్మణ్ ,మహేష్ రెడ్డి,వినోద్,సందీప్,భూషణం,శంకర్, మరియు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ పై దుష్ప్రచారం తగదు

*మేకల మోహన్ యాదవ్



మౌలాలి, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): రాజకీయ దురుద్దేశంతో బిజెపి నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పై దుష్ప్రచారం చేయడం మంచి పద్దతి కాదని ఇకనైనా ఈ వైఖరిని మానుకో వాలని బిజెపి సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నా రు. ఈటెల రాజేందర్ పూటకో పార్టీ మార్చే నాయకుడు కాదని స్పష్టం చేశారు. ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన నిజమైన ఉద్యమ కారుడని తెలిపారు. మన్సూరాబా ద్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమా మనికి ఈటెల రాజేందర్ వెళ్ళారని, ఆ సమయంలో ఈ కార్యక్ర మానికి వచ్చిన కాంగ్రెస్ నేతలు, మ ల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్సీ పట్నం మహేం దర్ రెడ్డి తో కలిసి ఒకే వేదికపై భోజనం చేస్తూ మర్యాద పూర్వ కంగా మాట్లాడటం జరిగిందన్నారు. ఇందులో రాజకీయాలకు తావులేదన్నారు. ఈసారి బీజేపీ తరుపున ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తే ఆయన భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని మోహన్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు

## బిసి సమగ్ర కులగణనకు ఏకగ్రీవ తీర్మానం హర్షనీయం

*పిట్టల నాగరాజు



మౌలాలి, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): బీసీ సమగ్ర కులగణన కు తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం లభించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల నా గ రాజు అన్నారు. బీసీలు అన్ని రంగాలలో రాణిం చాలనే ఉద్దే శ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ కులగణన బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. బీసీలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమగ్ర కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక మన్నా రు. కేసీఆర్ ప్రభుత్వం హయంలో గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పదేళ్ళు దాటినా బీసీలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని విమర్శిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమాన అవకాశా లు కల్పించేం దుకు కృషి చేస్తుం దని నాగరాజు తెలిపారు.

## ఎస్ఆర్ నగర్లో హోటల్ ఉడుపి హోమ్ ప్రారంభం

సనత్ నగర్: ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి): గత 24 సంవత్సరాలనుండి హోటల్ రంగంలో విశేష సేవలందిస్తున్న ఉడుపి హోటల్ మారుతున్న నాగరికతకు సరిపడేలా ప్రజలందరికి రుచికరమైన శాఖహార వంటకాలను అందించాలనే సత్సంకల్పంతో సంజీవ రెడ్డి నగర్ లో ఆదివారం తమ నూతన హోటల్ ను ప్రారంభించింది. పి. గణేష్ ప్రసాద్ భట్, పి. మనోహర్ భట్, పి. గిరీష్ భట్ ముగ్గురు సోదరుల హోటల్ ను ప్రారంభించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. హోటల్ ఉడుపి హోమ్ స్వచ్ఛతకు, శుభ్రతకు మారుపేరైనహోటల్స్. శాఖహారంతో కూడిన రుచికరమైన వంటకాలు,టిఫిన్ లను అం దిస్తుందని తెలిపారు.హోటల్ ఉడుపి వారు హోటల్ రంగంలో పలు రాష్ట్రాలలో ఇప్పటికే తమ సేవలను అందిస్తున్నట్లు తెలి పారు.



## ప్రతి కంటా కన్నీళ్లు.. బ్రహ్మాపుత్రుడికి వీడుకోలు..

- గురుస్వామి శ్రీ సతీష్ నాయర్ అంతిమయాత్ర
- వేలాదిగా హాజరైన జనసంద్రం
- పాడె మోసిన షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన గురుస్వామి
- సాక్షాత్తు అయ్యప్ప పుత్రుడిగా కీర్తి - ఆ అద్భుత గాత్రం ఇక వినిపించదు



**కొత్తూరు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** మాల ధారణను.. నియమాల తోరణాన్ని తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక మంది భక్తులకు పరిచయం చేసిన చరిత్ర ఆయనది.. బ్రహ్మపుత్రుడిగా, స్వామి అయ్యప్ప మహా భక్తుడిగా కీర్తి గాంచిన చరిత్ర అయనది.. లక్షలాదిమందిని దశాబ్దాల కాలంగా అయ్యప్ప మార్గంలో నడిపి ఆధ్యాత్మిక వైభవాన్ని పెంచిన కీర్తి.. వ్యసనాలకు దూరంగా యువతను నడిపించిన స్ఫూర్తి ఆయన సొంతం.. దశాబ్దాలుగా ఆధ్యాత్మికతను పెంచి ఈ రోజున అందరినీ విషాదంలో నుంచి దైవ సన్నిధికేగిన గురుస్వామి శ్రీసతీష్ నాయర్ మరణం కేవలం షాద్ నగర్ పరిధిలోనే కాదు తెలుగు రాష్ట్రాలలోనే తీరని విషాదాన్ని నింపింది. ఆయన అంతిమయాత్రను పురస్కరించుకొని వేలాదిగా హాజరైన జనం కంట కన్నీరు ఒలికింది. షాద్ నగర్ ప్రముఖ "న్యాయవాది కంచి రాజ్ గోపాల్" తదితరులు గురు స్వామి శ్రీ సతీష్ నాయర్ ఔనత్యాన్ని చాటారు.

**ఇది చరిత్ర..**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల నివాసి అయిన గురుస్వామి శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ అయ్యప్ప భక్తుడిగా, గురు స్వామిగా ఎంతో కీర్తిని సాధించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మాత్రమే కాదు ఎక్కడ ఎవరు మాల ధారణ చేయాలన్న గురుస్వామి ఆశీస్సులు ఉండాల్సిందే. ఎక్కడ అయ్యప్ప పూజ, భజనలు, మహా పడిపూజ వంటివి జరిగిన ఆయన గాత్రం వినిపించాల్సిందే. 70వ దశకం నుంచి మాలధారణతో ముందుకు సాగుతున్న ఆయన మాల ధరించని సంవత్సరం అంటూ ఏదీ ఉండదు. 90వ దశకంలో కొత్తూరు మండలంలో తొలిసారిగా పాత జాతీయ రహదారి పక్కన అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించడంలో ఆయన పాత్ర కీలకంగా మారింది. ప్రస్తుతం ఆ ఆలయాన్ని అత్యాధునికంగా ముస్తాబు చేస్తున్నారు. ఇది కూడా ఆయన కృషి ఫలితమే. అయితే ఆ ఆలయం పూర్తి కాకముందే ఆయన దైవ సన్నిధికి చేరడం అయ్యప్ప భక్తులను విషాదంలో ముంచేస్తుంది. శబరిమలై లో ఒక్కసారి పెద్ద పాదం నడవాలంటే చాలా కష్టం. అలాంటిది ప్రతి ఏడాది కన్నె స్వాములను వెంటబెట్టుకొని వాళ్లను ప్రోత్సహిస్తూ దశాబ్దాలుగా పెద్ద పాదం నడుస్తున్న ఘన చరిత్ర ఈ స్వామిది. అందుకే అయ్యప్ప భక్తులు ఆయనను దైవ సమానులుగా కొలుస్తుంటారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న నేపథ్యంలో ఆయన కోలుకోవాలని దేవుడిని కోరుకొని స్వామి అంటూ ఎవరూ ఉండరు. కానీ అయ్యప్ప భక్తులు ఒకటి కలిస్తే విధి మరొక్కటి తలచింది. అయ్యప్ప మహా భక్తులైన గురు స్వామిని ఆ దైవం తన వద్దకు ఆహ్వానించింది.

**పాడే మోసిన ఎమ్మెల్యే శంకర్..**

అయ్యప్ప భక్తులనే కాదు గురు స్వామి గురించి తెలిసిన ప్రతి ఒక్కరిని ఈ విషాదం కన్నీటముంది. వారిలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఒకరు. గురుస్వామి మరణ వార్త తెలియడంతో తీవ్ర దిగ్భ్రాంతి కి గురైన ఎమ్మెల్యే ఆదివారం ఆయన అంతిమయాత్రలో సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి గురుస్వామి హరి జీవన్, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాదు.. గురు స్వామి పాడేను కూడా ఆయన మోశారు. ఎంతో మంది యువతను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి వారికి వ్యసనాల నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు గురుస్వామి అని ఎమ్మెల్యే కొనియాడారు. గురు స్వామి మరణం పై కన్నీటి పర్యంతమైన ఆయన కుటుంబానికి అయ్యప్ప స్వామి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. గురుస్వామి అంతిమయాత్రకు రంగారెడ్డి జిల్లా నుంచి మాత్రమే కాకుండా వివిధ జిల్లాల నుంచి అయ్యప్ప భక్తులు, గురు స్వామి అభిమానులు వేలాదిగా హాజరయ్యారు. గురు స్వామిని చివరిసారిగా చూసి కన్నీటి పర్యంతమయ్యారు. హరిహరాసనం అంటూ అయ్యప్ప గీతాన్ని ప్రతి భజన లోను, మహా పడిపూజలోను ఆలపించి స్వాములను భక్తి పారవశ్యంలో ముంచెత్తిన గురుస్వామి గాత్రం ఇక తమకు వినిపించదని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవడం విశేషం.

## బిజినెస్ రానించాలంటే కస్టమర్ల మన్ననలు పొందాలి

- తులసి జ్యువలరీ షోరూం ప్రారంభోత్సవంలో
ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్





**మేడిపల్లి ఫిబ్రవరి18 ప్రజాజ్యోతి** బిజినెస్ రానించాలంటే కస్టమర్ల మన్ననలు పొందితే చాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,టీపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌లు అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో తులసి జ్యువలరీ షోరూమ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు కస్టమర్లు దేవుళ్లతో సమానమని, కల్తీ లేని వ్యాపారం చేస్తే దానంతట అదే బిజినెస్ అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,కార్పొరేటర్లు పోగుల నర్సింహ్మా రెడ్డి,పులకండ్ల హేమలత జంగారెడ్డి,నాయకులు నత్తి మైసయ్య,కొత్త కిశోర్ గౌడ్,జంగారెడ్డి,దానగళ్ల యాదగిరి,పులకండ్ల కీర్తన్ రెడ్డి,మోతె రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి సతీష్ నాయర్ మరణం అయ్యప్ప భక్తులకు తీరనిలోటు

- తిమ్మాపూర్ ఎక్స్ రోడ్‌లో గురుస్వామి
చిత్రపటానికి నివాళులు అర్పించిన తిమ్మాపూర్ అయ్యప్ప భక్త బృందం





**కొత్తూరు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** శ్రీశ్రీశ్రీ గురుబ్రహ్మ సతీష్ నాయర్ గురుస్వామి మరణం రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తులకు తీరని లోటు అని తిమ్మాపూర్ అయ్యప్ప భక్త బృందం అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ లో అయ్యప్ప భక్తులతో కలిసి గురుస్వామి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అందరిలో ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తూ ఎందరో అయ్యప్ప స్వామి భక్తులకు మార్గదర్శకాలుగా నిలిచి వేల మంది శిష్యులకు గురుబ్రహ్మగా నిలిచారని వారు అన్నారు.

## బీసీ ఐక్యవేదిక జేఏసీ
## క్యాలెండర్ను ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సభలో బీసీ నాయకులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ ద్వారా బీసీ ఐక్యవేదిక జేఏసీ 20 24 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం బీసీలకు రాజకీయ ఆర్థిక న్యాయం చేయటానికి అసెంబ్లీలో బీసీ కుల గణన చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించింది.బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరు పేదలకు సాయం చేయటానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు.శేరిలింగంపల్లి బీసీలకు స్థానం కల్పిస్తూ న్యాయం చేయటానికి నేను ముందుంటానే జగదీశ్వర్ గౌడ్ తెలియపరిచారు. ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తమ సందేశంలో బీసీ జనగణన చేయటం సంతోష్ దాయకం.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయటానికి ముందడుగు వేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.శేరిలింగంపల్లి ద్వారా మొదలుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు వేసి ఐకమత్యం చాటుతామన్నారు. శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని నమ్మకం కలిగింది.మన న్యాయమైన డిమాండ్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ముందుకు పోదాం అని పిలుపునిచ్చారు.ప్రభుత్వం స్పందించి బీసీలకు న్యాయం చేస్తున్నందున బీసీలు పాలాభిషేకం చేయాలని కోరి బీసీ సంఘాలు ముందుకు రావాలని మన ఐకమత్యంతో సంఘటితం కావాలని తెలిపారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న మాట్లాడుతూ ధనస్వామ్యంలో కూడా ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు నమస్కారాలు తెలుపుతూ అభినందించారు. బీసీ కులాలే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ తో పాటు జనగణన చేయడం ఉప ముఖ్యమంత్రి బట్టి అసెంబ్లీలో అనౌన్స్ చేయడం ప్రజాస్వామ్య పోకడలను గుర్తుచేస్తుంది. వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు 1948 సెప్టెంబర్ 17 నా స్వాతంత్రం రాలేదని ఇప్పుడు మనకు స్వాతంత్రం ఇచ్చినట్లు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రివర్గానికి ముఖ్యంగా రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభివందనములు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కూడా మాట్లాడడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశంసించడం గొప్ప విశేషం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్,బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్,శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహ ముదిరాజ్ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి తిరుపతి,ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్ కార్యదర్శి మక్బూల్ భాయ్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు సరోజ వెంకటమ్మ అనేకమంది కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ లబ్ధికి ఈ కేవైసీ తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి తులసి





**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** పట్టాదారు పాసుపుస్తకం ఉండి పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలో పడుతున్న రైతులు ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసి పేర్కొన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఆదివారం ఏవో తులసి పర్యటించి మండల వ్యవసాయ విస్తరణాధికారులు నిర్వహిస్తున్న పీఎం కిసాన్ ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తులసి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయం అందుతున్న క్రమంలో ప్రభుత్వం ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను తప్పనిసరి చేసిందన్నారు. ఇప్పటి వరకు చేవెళ్ల మండలంలో 92 శాతం పీఎం కిసాన్ ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియ పూర్తయిందని, మిగితా 8శాతం మంది రైతులు విధిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేసుకోలేని యెడల తదుపరి విడుత ఖాతాలో పంట పెట్టుబడి సాయం పడదని తెలిపారు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం లేని రైతులు కూడా తప్పని సరిగా లింక్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి స్వాతిప్రియ, గ్రామ రైతులు, తదితరులు ఉన్నారు.

## ముళ్లకత్వ చెరువును పరిశీలించిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసలు ఏర్పర్చడంవలన బుగర్భజలాలు అవిరావుతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలాజినగర్ డివిజన్ లోని ముళ్లకత్వ చెరువును బండి రమేష్ పరిశీలించారు. అక్కడి చెరువు యొక్క నాలను, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో మట్టితో పూడ్చి రేకుల షెడ్లు వేసి కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆ యొక్క అధికారిని రేపటిలోపు సమగ్రమైన రిపోర్ట్ అందించాలని సూచించారు. కబ్జాల్లో వున్నా ఎలాంటి వారినైనా నిర్దాక్షిణ్యంగా కాలిచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తూము సంతోష్, గోపాల్ రెడ్డి చున్ను భాయ్, నయీమ్ మొహమ్మద్, సచిన్, మోసిన్, నరేష్, టీంకు, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, కల్పనా, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల రాజయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య ని, ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన మల్కుడ్ రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డి ని ఆదివారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి
సీఎస్‌సీ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో చేవెళ్లలోని సీపీఐ కాలనీ పేస్ టూలో హెల్త్ క్యాంపు



**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ పేస్ 2లో హైదరాబాదులోని సోమాజిగూడ లో ఉన్న సి ఎస్ సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిహాల్ అహ్మద్ ఆదివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు 32 రకాల టేస్ట్ లు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహమ్మద్ మస్తాన్, సాయి తేజ, రాజశ్రీ, అబూ సోఫియాన్, సందీప్ మండల పార్టీ కార్యదర్శి సత్తి రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, సుగుణమ్మ, వెంకటమ్మ, బాగ్యమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి అంత్యక్రియలు

నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు
ఎమ్మె సత్యనారాయణ



**కొత్తూరు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి అంత్యక్రియలు ముగిసాయి. శంషాబాద్ మండలం పాలమాకుల్ గ్రామంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కేరళ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలలో వేల సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని నివాళులర్పించారు. ఆయన అభిమానులతో పాలమాకుల జనసంద్రమైపోయింది. కొత్తూరు మండలానికి చెందిన వేలమంది అయ్యప్ప స్వామి భక్తులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పెంజర్లలో పొట్లపల్లి
## పోచమ్మ వృద్ధురాలు మృతి

- అంతక్రియ ఖర్చులకు సహాయం చేసిన మామిడి యుగంధర్ రెడ్డి
- గ్రామస్తుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



**కొత్తూరు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని పెంజర్ల లో పొట్లపల్లి పోచమ్మ మృతి చెందిన వార్త తెలుసుకున్న పేదరికంతో ఉన్న వాళ్ళని మామిడి యుగంధర్ రెడ్డి ఆర్థిక సహాయం అందచేయాలని దృక్పథంతో గ్రామస్తుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెంజర్ల ఎంపీటీసీ దేశాల అంజమ్మ,దేశాల రమేష్,నింగని రాములు,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ లేఅవుట్ క్రికెట్ ప్రీమియం లీగ్‌ని ప్రారంభించిన శ్రీఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలు కూడా ఎంతో ముఖ్యమని విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపుతూ క్రీడలను ప్రోత్సహిస్తున్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఇంత పెద్ద ఈవెంట్ ని ప్రోత్సహించిన బాలాజీ లేఅవుట్ సభ్యులకి ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లిన కృష్ణ అభినందనలు తెలియజేసిన పున్నా రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ లిబాలాజీ లేఔట్ లో క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు స్పాన్సర్ గా వహిస్తూ . క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించి పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని దానికి తల్లిదండ్రులు సహకరించాలని ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో కృష్ణ ,అనూప్ కుమార్, అష్రఫ్, మహేష్ ,భద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఏసీపి కిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** ఇటీవలే చేవెళ్ల నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన బంటు కిషన్ ను డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏసీబీకి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని శాంతి భద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు ఇసుక లారీలతో పొంచి ఉన్న ప్రమాదం

- కరీంనగర్- మంథని- కాటారం మధ్య ఇసుక లారీలతో ఇబ్బందులు



మంథని, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) మేడారం వనదేవతల జన జాతరకు ప్రధాన రహదారిపై జాతరకు పోతున్న భక్తులు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్ద గిరిజన జాతరగా కొలుస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రఖ్యాతి గాంచింది. జాతర మార్గంలో వచ్చిపోయే భక్తులు ప్రధాన రహదారుల పై ఇసుక లారీలతో ప్రమాదం పొంచి ఉంది. కరీంనగర్- మంథని- కాటారం ప్రధాన రహదారి పై అధిక సంఖ్యలో భక్తులు ప్రైవేటు వాహనాలలో, ఆర్టీసీ బస్సులలో, సొంత వాహనాలలో కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క- సారలమ్మ జాతరకు ఇప్పటికే వెళ్లి వస్తున్నారు. ఇసుక లారీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ప్రధాన రహదారిపై వందల సంఖ్యలో రావడంతో కరీంనగర్ మీదుగా మంథని నుండి కాటారం వరకు అటు మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల్ నుండి మంథని కి వచ్చి కాటారం నుంచే మేడారం జాతరకు పోవాలి. ఇలా వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రైవేట్ వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులు కాటారం మంథని కరీంనగర్ ప్రధాన రహదారిపై ప్రతి రోజు పగలు రాత్రి తేడా లేకుండా వందల సంఖ్యలో ఇసుక లారీలు రోడ్డుపై ప్రయాణిస్తుండడంతో జాతరకు పోయే భక్తులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నామని అంటున్నారు. లారీలు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో, నిద్ర మత్తులో డ్రైవింగ్ చేస్తున్నారని అంటున్నారు. దీంతో రోడ్డుపై జాతరకు పోతున్న ప్రైవేటు వాహనాల సంఖ్య ఆర్టిసి బస్సుల సంఖ్య పెరిగిందని, ఏదైనా ప్రమాద ఘటన జరగక ముందే జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలని భక్తులు, ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## రాచపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన


- ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్





జమ్మికుంట, ఫిబ్రవరి18( ప్రజా జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో వ్యయప్రయసాలకు ఓర్చి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జమ్మికుంట పట్టణానికి చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హాజరయ్యి శిబిరాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి,ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులు అందించిన ఆసుపత్రి వైద్యులను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించుటకు ఆరోగ్యశ్రీ ని 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు.. భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్యాన్ని అందించడం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దొంతుల రాజేశం, మడిపల్లి సంతోష్ మడిపల్లి కుమార్ మాచర్ల నాగరాజు లను అభినందించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషోర్ కుమార్, ముషం సురేష్, ఉడుగుల సురేష్, ముశం ప్రణీత, ఉడుగుల అనిత, ఆస్పత్రి మేనేజర్ కిరణ్, సిబ్బంది, గ్రామశాఖ మల్లేష్, మండల అధ్యక్షులు ఇంగిలి రామారావు,మాజీ జడ్పిటిసి అరుకాల వేరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగపాణి, హైదరాబాదు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం,జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, వంగ రామకృష్ణ, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, సజ్జు, నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ ఇల్లందకుంట మండల అధ్యక్షులు అన్వేష్, రవీందర్, అన్నం ప్రవీణ్,పర్లపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దుర్గం నగేష్



జ్యోతినగర్ , (ప్రజా జ్యోతి),, ఫిబ్రవరి 18: రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ న్యూ పోరటపల్లికి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యుడు చీమల ఆనంద్ సహోదరుడు చీమల వినయ్ కుమార్- రవళిలకు ఆదివారం జరిగిన వివాహ మహోత్సవానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ - రామాబాయి దంపతుల చిత్రపటాన్ని బహుకరించారు. దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపాలతో, సుఖ సంతోషాలతో పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ చీమల ఆనంద్, సునీత తదితరులు ఉన్నారు.

## వాణినగర్ పద్మశాలి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని వాణినగర్ లో పద్మశాలి సేవా సమితి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ రెనే హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపునులచే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. బిపి షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలుతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పద్మశాలి సేవా సమితి అధ్యక్షుడు కొక్కుల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు సిహెచ్ నరేందర్, ప్రధాన కార్యదర్శి వాసం రఘుకుమార్, సహాయ కార్యదర్శి కట్కం రవీందర్, కోశాధికారి జుంజురి శ్రీహరి, డైరెక్టర్ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన రేనే హాస్పిటల్ డాక్టర్లకు పద్మశాలి కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో సంతోషం వక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి కార్యక్రమాలు సేవా సమితి తరుపున చేస్తామని తెలియజేశారు. అందుబాటులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం పట్ల వాణినగర్ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పద్మశాలి సేవ సమితికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్లకు కేటీఆర్ చేసిందేమీ లేదు

- సొంత ప్రయోజనాలకే కాళేశ్వరం నీళ్ళు
- అభివృద్ధి పేరిట ఇసుక, నీళ్ళుతో ఖజనాల దోపిడీ
- సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి




సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): నీటిపారుదల అంశంలో సిరిసిల్లకు కేటీఆర్ చేసిందేమీ లేదని, సొంత ప్రయోజనాలకే కాళేశ్వరం నీళ్ళు వాడుకున్నారని కాంగ్రెస్ పార్టి సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి అన్నారు. శాసన సభ సమావేశంలో సిరిసిల్ల ప్రాంత ఇరిగేషన్ పై కేటిఆర్ చేసిన వాఖ్యలపై కెకె మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లలో సిరిసిల్ల నియోజకవర్గ ఏమ్మేల్యేగా, మంత్రిగా, షాడో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేటిఆర్ నియోజకవర్గ ఇరిగేషన్ విభాగంలో చేసిందంత స్వలాభం కోసమేనన్నారు. లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, దానికి అనుసంధానంగా ప్యాకేజ్ నెం:09(మల్కపేట రిజర్వాయర్ ),10 (అనంతగిరి రిజర్వాయర్ ),11(రంగనాయక సాగర్ ),12(మల్లన్న సాగర్ ) ద్వారా రిజర్వాయర్ లు నిర్మించి, వాటి నుండి సిరిసిల్లా నియోజకవర్గాన్ని కాళేశ్వరం జలాలతో తడిపి సిరిసిల్లా నియోజకవర్గాన్ని ఎల్లప్పుడు పచ్చగా ఉంచుతామని ప్రగల్భాలు పలికి కేవలం,నియోజకవర్గంలోని లోయర్ మానేర్ పరివాహిక ప్రాంతాలలోని అనంతగిరి రిజర్వాయర్ ,రంగనాయకసాగర్ లను నింపి సిద్దిపేట ప్రాంతాలకు నీళ్ళు మల్లించుకుపోయారే తప్ప , రంగనాయక సాగర్ నుండి ముస్తాబాద్ ,తంగళ్ళపల్లి మండలాలకు ,మల్లన్న సాగర్ నుండి గంభీరావు పేట మండల ప్రాంతాలకు నీరు అందించలేదని విమర్శించారు. ప్రాజెక్ట్ ల పేరు చెప్పి ప్రజలను నమ్మించి కేటిఆర్ చేసింది ఇదేనన్నారు. నేటివరకు మల్లన్న సాగర్ రిజర్వాయర్ కు అనుసంధానమైన కాల్వలకు భూమి సేకరణ జరగలేదని,కాల్వలు నిర్మించలేదని దుయ్యబట్టారు. ఇంకా ఈ రిజర్వాయర్ల పూర్తి స్థాయి నిర్మాణానికి155.14 కోట్ల బడ్జెట్ అవసరముంటే 15 ఏళ్ళలో కేటిఆర్ ఎం చేశాడని ప్రశ్నించారు. ఇన్నేళ్ళలో నియోజకవర్గ నుండి అభివృద్ధి పేరిట ఇసుక, నీళ్ళు, తరలించుకొని ఖజనాలు నింపుకున్నారని ధ్వజమెత్తారు. నేటికి ముస్తాబాద్, తంగళ్ళపల్లి, గంభీరావుపేట మండలాలోని భూములు నీళ్ళకై అరులు చాస్తున్నాయని ,ఆయా ప్రాంతాలకు రైతులకు కేటిఆర్ చేసింది ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేటిఆర్ గొప్పలు కొట్టడం మానుకోవాలని, ఆయన వెంట ఉండే అనుచరులు, చెంచాలు ఉకదంపుడు ఉపన్యాసాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, యెల్లే లక్ష్మినారాయణ,యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనతో రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు
- అసెంబ్లీలో తీర్మానం పట్ల హర్షం



సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): బీసీ కులగణనతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం సాకారం అవుతుందని పర్శ హన్మాండ్లు అన్నారు. బీసీ గుణగణనపై అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ నేత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీల బీసీ కులగలనా చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ కులగన చేపడతామని హామీ ఇచ్చి, నెరవేర్చిందన్నారు. గతంలో బీసీ కులగణన చేపట్టకపోవడం పట్ల స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తులో బీసీలకు అన్యాయం జరగద్దంటే సామాజిక న్యాయం జరగాలంటే బీసీ కులగణన జరిగి తీరాల్సిందేనని, కులగణన అనంతరమే స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు స్థానిక సంస్థలలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అగ్రవర్ణమైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీ కులగణన జపం చేస్తా ఉంటే బీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ కులాలను వూసేత్తలేదన్నారు. బీసీ ప్రధాన మంత్రిగా 10 సంవత్సరాలుగా కొనసాగినప్పటికీ ఇంతవరకు ఓబీసీ మంత్రిత్వ శాఖ కేంద్రంలో ఏర్పాటు చేయలేదని అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగంలో జనాభా ప్రతిపాదికన వాటా కల్పించి, బీసీలకు న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి పార్టీకి పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణన చేపట్టాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ పార్టీ అయినా రాజకీయాలకు అతీతంగా బీసీలకు మంచి చేస్తే స్వాగతిస్తామని, కీడు చేస్తే అన్యాయం చేస్తే ఆ పార్టీలను ఎండగడతామని అన్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు అనుకూలమని, తప్పకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె ఎల్లప్ప, తడుక కమలాకర్, సామల తిరుపతి, నల్ల శ్రీకాంత్, గాజుల సాగర్, అన్నదాస్ భాను, అల్లే బాలరాజు, మార్గం లక్ష్మణ్, దొంత రవి, బచ్చు ప్రసాద్ ,దువ్వాళా కొండయ్య, చిందం శ్రీధర్ బిట్ల రాఘవులు, వెంగళ ప్రమోద్, ఇల్లంతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



కరీంనగర్, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రహదారి వద్ద కొలువైన శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ ఈఓ ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ చకిలం శ్రీనివాస్ పాల్గొని, వేద పురోహితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాలతో కళ్యాణ దాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు, లక్ష్మీ నారాయణ ధ్యానంతో, గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి, వేద పండితులు కళ్యాణం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు.



### మంథని నుంచి మేడారం
## జాతరకు 177 ఆర్టీసి బస్సులు

ఆర్టీసీనీ ఆదరించండి: డిఎం రాజశేఖర్






మంథని, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) మంథని నుంచి 177 బస్సులు మేడారం జాతరకు నడిపిస్తున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.మంథని నుంచి మేడారం వెళ్లే భక్తులకు మంథని బస్ స్టేషన్ ఆవరణలో అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం, టెంట్లు, అన్న ప్రసాదం, క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మేడారం వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పించామని అన్నారు. పురుషులకు రూ. 320,మగ పిల్లలకు రూ. 180 టికెట్ చార్జీలు ఉంటాయని తెలిపారు. ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం చేస్తూ ఆర్టీసీ ని ఆదరించాలని ప్రయాణికులను భక్తులను డిపో మేనేజర్ ఏ. రాజశేఖర్ కోరారు.

## కనీ వినీ ఎరుగని రీతిలో వెల్లుల్లి ధరలు



మంథని, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వెల్లుల్లి ధరలు కనివిని ఎరుగని రీతిలో భగ్గుమంటున్నాయి. బహిరంగ మార్కెట్లో వెల్లుల్లి ధర కిలో రూ. 500 పలుకుతున్నది. రుచికి, ఆరోగ్యానికి వంటల్లో,మాంసాహారంలో విరివిగా వాడే వెల్లుల్లి ఒక్కసారిగా ఘాటెక్కింది. ఫిబ్రవరి నెలలో సమ్మక్కల మొక్కులు యాటలతో మొక్కుతుండడం, పెళ్లిళ్లు తోడవడంతో విందులు, వినోదాల్లో వెల్లుల్లి కొనాలంటే సామాన్యులు జంకుతున్నారు. ఆకాశాన్నింటిన వెల్లుల్లి ధరలు ఇప్పట్లో దిగివచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. వెల్లుల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఏ, బి అనేక వ్యాధులకు నివారిణిగా పనిచేస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి జీర్ణ సమస్యలకు, రుగ్మతలకు మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుంది.

### నూతన ఎస్సై
## రాంమోహన్‌ను కలిసిన వినోద్ సైన్యం




గంభీరావుపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట ఎస్సై రాంమోహన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వినోద్ సైన్యం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగదండి రవి. ఆయన వెంట వినోదన్న సైన్యం నాయకులు అయ్యవారి చిన్న , శనిగరపు కిషన్ , తలారి ప్రేమ్ ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో
## కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ చేరిక



వేములవాడ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కండువా కప్పి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కు ఆది శ్రీనివాస్ కండువా కప్పి, కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో రాబోవు పార్లమెంట్ ఎన్నికల ముందు వేములవాడ బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

# దోమకొండలో వాహణాల తనిఖీ

కామారెడ్డి జిల్లా దోమకొండ , 18 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) . దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ చిందం గణేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తనిఖీలో భాగంగా వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు లేనందున 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించడం వల్ల తమ ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. వాహనదారులు తమ వెంట సంబంధిత పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనం నడిపితే కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# వ్యవసాయ విద్యుత్తు ట్రాన్స్ఫారం ధ్వంసం

నిజాంసాగర్ ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతీ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో జాతీయ రహదారి 161 సమీపంలో ఉన్న వ్యవసాయ విద్యుత్తు ట్రాన్స్ఫారాన్ని ధ్వంసం చేసి దాని లోపల ఉన్న విలువైన కాపర్ వైర్ ని దొంగలించిన గుర్తు తెలియని దుండగులు. వివరాల్లోకి వెళితే... మస్కూరి గణేష్ తన వ్యవసాయ పరిసరాల్లో అమర్చుకున్న విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని శనివారం రాత్రి ట్రాన్స్ఫారాన్ని ధ్వంసం చేసి ట్రాన్స్ఫర్ పాత్రలు చిందర భందరగ పారేసి దాని లోపల ఉన్న విలువైన కాపర్ వైర్ దొంగలించారు. రైతు రోజులాగే తన పొలానికి వెళ్లి చూడగా ట్రాన్స్ఫారం ధ్వంసం కాగా సంబంధిత అధికారులకు తెలిపారు. సంబంధిత అధికారులు అక్కడే చేరుకొని దర్యాప్తుకై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజేశ్వర్ తెలియపరిచారు.

# నేడు శివాజీ జయంతి


## ఆయన భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు

### కవి లెక్చరర్ ఉమా శేషారావు వైద్య.

కామారెడ్డిజిల్లా దోమకొండ ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి). శివాజీ షాహజీ బొంస్లే ఒక భారతీయ పాలకుడు మరొక వంశ సభ్యుడు శివాజీ బీజాపూర్ యొక్క క్షీణిస్తున్న అదిల్షాహి నుండి స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచుకున్నారు. అది మరాఠా సామ్రాజ్యం యొక్క ఆవిర్భావాన్ని ఏర్పరుస్తుంది. 1674లో అతను అధికారికంగా రాయగడ్ కోటాలో రాజ్యం యొక్క చక్రవర్తిగా పట్టాభిషేకుడయ్యాడు . తన జీవిత కాలంలో శివాజీ మొఘల్ సామ్రాజ్యం గోల్కొండ సుల్తానేత్ మరియు యూరోపియన్ వలస శక్తులతో పొత్తులు మరియు శత్రుత్వంతో రెండింటిలోనూ నిమగ్నమయ్యాడు. శివాజీ యొక్క సైనిక దళాలు మరాఠా ప్రభావ ప్రాంతాన్ని విస్తరించాయి. కోటాలో మరాఠీ మరియు సంస్కృత భాషల వాడకాన్ని ప్రోత్సహించాడు. మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధను వహించాడు. శివాజీ ప్రస్తుతం పూణే జిల్లాలో జున్నవర్ నగరానికి సమీపంలో ఉన్న శివనేరి కొండకోటలో జన్మించాడు. అతని పుట్టిన తేదీపై పండితులు విభేదిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 19వ తేదీని శివాజీ జన్మదినాన్ని శివాజీ జయంతి స్మారకంగా ప్రకటించింది . శివాజీ స్థానిక దేవత అయిన శివాజీ దేవి పేరు పెట్టారు. శివాజీ వంశానికి చెందిన మ షాజియా భోస్లే మరాటా కుటుంబానికి చెందిన వాడు. శివాజీ తండ్రి.తల్లి



జిజియబాయి.శివాజీకి ముందు పుట్టిన వారు అందరు మృతి చెందగా పురాణ గాథలు రామాయణ, మహాభారత కథలు శివాజీకి బోధించది.తల్లి ప్రభావం శివాజీపై ఎంతో ఉంది. తండ్రి పరాజయాలను పరిశీలించి యుద్ధ తంత్ర విజయాలను ఆకళింపు చేసుకున్నారు. 17 ఏళ్ల వయసులోనే మొట్టమొదటి యుద్ధం చేసి తోర్నాకోటను సొంతం చేసుకున్నాడు. మరో మూడేళ్లలో కొండన రాజ్ గెట్ కొట్టాలని సొంతం చేసుకొని కునే ప్రాంతాన్ని అంతా స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. శివాజీ తమ కోటలను సొంతం చేసుకోవడం చూసి అదిల్షా మోసపూరితంగా శివాజీ తండ్రి బందీ చేశాడు. తర్వాత శివాజీని బెంగళూరులో ఉన్న శివాజీ అన్నా ఆయన శంభాజీని పట్టుకోవడానికి రెండు సైన్యాలను పంపగా అన్నదమ్ములు ఇద్దరు ఆ సైన్యాలను ఓడించి తమ తండ్రిని బంధ విముక్తుని చేయించుకున్నారు. అదిల్షా యుద్ధ భయంకరులుగా పేరుపొందిన అఫ్జల్ ఖాన్ను శివాజీ పైకి యుద్ధానికి పంపాడు. శివాజీ యుద్ధ తంత్రాలు తెలిసిన అతను శివాజీ ఇష్టదైవమైన భవాని దేవి దేవాలయాలను కూల్చాడు . ఇది తెలిసిన శివాజీ తాను యుద్ధానికి సిద్ధంగా లేనని చర్చలకు గురించాడు. ప్రతాప్ ఘడ్ సమావేశం ఇవ్వడానికి ఇద్దరు అంగీకరించారు. ఒక్కొక్క వర్నాన్ని ధరించి పిడిపాకు లోపల దాచుకున్నాడు . ఇద్దరు కేవలం తమ అంగరక్షకులతో గుడారంలోకి వెళ్లి చర్చలు జరుపుతుండగా అఫ్జల్ ఖాన్ దాచుకున్న కత్తితో శివాజీ పైన దాడి చేసినప్పుడు ఉక్కు కవచం వల్ల శివాజీ తప్పించుకున్నాడు. అఫ్జల్ ఖాన్ సైనిక అధికారులను శివాజీ సైన్యాధికారులు అడ్డుకోనగా శివాజీ తన దగ్గరున్న పిడి పులిగోల్లతో అఫ్జల్ ఖాన్ పొట్టను లక్ష్మి నరసింహ స్వామి వారి చీల్చి చెందాడు. అఫ్జల్ ఖాన్ తప్పించుకొని గుడారం దాటిపోతుండగా ఒకే వేటకు అఫ్జల్ ఖాన్ తల నరుకుతాడు . ఇదే తంత్రాలతో మాత్రమే కాకుండా పరిపాలన విధానంలో కూడా శివాజీ భారత దేశ రాజుల్లో అగ్రగన్యుడు. మంత్రిమండలి విదేశాంగ విధానం పటిష్టమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుపడ్డాడు. శివాజీ భవానీ దేవి భక్తుడు శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాళ్ళు కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో 3 వంతులు ముస్లింలు సైన్యంలో ఉండేవారు. హైదరాలి ఆయుధాల విభాగానికి ఇబ్రహీం నావికతలానికి సిద్ధి ఇబ్రహీం మందు గుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. దౌలత్ ఖాన్ సిద్ధిక్ అనే ఇద్దరు ముస్లింలు శివాజీ అంగరక్షకులలో అతిముక్యుడు అగ్ర నుంచి శివాజీ తప్పించుకోవడానికి సహాయపడిన వ్యక్తి మతాన్ని మెహత్తర్ కూడా ముస్లిం సుదీర్ఘకాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసిన ఎన్నడు పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధంలో చేయలేని వారి స్త్రీలకు పసివారికి సాయం చేసేవాడు. ఒకసారి శివాజీ సైనిక



అధికారికి ఒక చిన్న ముస్లిం రాజును గురించి అతడు అందమైన కోడలు తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశ పెట్టాడు. శివాజీ ఆమెతో నా తల్లి కూడా మీ అంత అందమైన. అయి ఉంటే నేను కూడా అందంగా ఉ ండేవాణ్ణి ఆమెను తనిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లౌకిక పాలకుడు అన్ని మతాలకు అనుకూలంగా ఉ ంది. అన్ని మతాల . భారతదేశంలో ఎందరో రాజులు ఎల్లప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్ప రాజుగా చేశారు. శివాజీ పట్టాభిషేకం రోజు హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటారు.

# ఐటీడీఏల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం





మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసి గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా వైద్యం ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉ న్నత చదువులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇట్టి విషయమై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని ఇంటర్ నుండే ఉన్నత చదువులకు వెళ్లేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పోడు భూములల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు 2005 సంవత్సరం ఆగస్టు 9వ తారీఖు నాడు మూడున్నర లక్షల ఎకరాలకు సోనియా గాంధీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్ రెడ్డి సీఎం గారి హయాంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఆ రోజులలో పాఠశాలలు, హాస్టల్స్ లో స్వయంగా పరిశీలించి సమస్యలన్నీ తెలుసుకొని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల సమస్య మరియు ఏఎన్ఎం, అంబులెన్స్ సమస్య ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున, ప్రస్తుతం రిమోట్ ఏరియా పి హెచ్ సి లలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు కాంట్రాక్టు బేస్ పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అందే విధంగా చూడాలని చెప్పారు. 100 పడకల ఆస్పత్రి మొదలుకొని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లానిషన్స్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గిరిజన రైతులకు అధిక శాతం నిధులు కేటాయించి ఆయిల్ ఫామ్ సాగుకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. ఆ దిశగా గిరిజన రైతుల కోసం జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టాలని అలాగే గిరిజన రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు. ఇందిర జలప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూముల అభివృద్ధి చేయడం జరిగిందని, మరల ఆ పథకాన్ని పున ప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉ న్నాయని ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పని చేసే టీచర్లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పార్లమెంటు సభ్యులు కవిత, శాసనసభ్యులు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, జారి ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్ల%శీ% వెంకటరావు ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ప్రియాంక అలా, ఐటీడీఏ ప్రతిక్ జైన్, ఓ ఎస్ డి కృష్ణ భాస్కర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్నూరు కాపుల జర్నలిస్టు ఫోరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు ఫోరం నూతన సంవత్సరం క్యాలెండర్, మూన్నూరుకాపు యూత్ ఫోర్స్ స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త



లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా క్యాలెండర్, స్టిక్కర్లను ప్రముఖ మెజీషియన్ సామల వేణు, మూన్నూరుకాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ జర్నలిస్టులు తుల్జెల శ్రీనివాస్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్తో కలిసి ఆవిష్కరించారు. సామల వేణు మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వృత్తి ధర్మంలో ప్రజా సమస్యలను భుజాన వేసుకొని సొంత కుటుంబాలను సైతం మరిచిపోతారన్నారు. ప్రభుత్వం అండగా ఉంటే మరింత మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడుతారన్నారు. మూన్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్రంలోని జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 5వేల మంది సభ్యత్వం ఉండడం సంతోషకరమని, అదే తరుణంలో పేద, మధ్యతరగతి జర్నలిస్టులకు సైతం అండగా నిలబడాలన్నారు. కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ కేవలం నలుగురైదుగురు సభ్యులతో ప్రారంభమైన జర్నలిస్టు ఫోరం 5వేల సభ్యత్వాలకు విస్తరించిందన్నారు. నేడు 33 జిల్లాల్లో కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఫోరానికి అనుబంధంగా యూత్ ఫోర్స్ ప్రారంభించాయని, మున్నూరుకాపు యువత ఎంతో ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఉపాధి, ఉ ద్యోగ అవకాశాల కల్పనకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ తరగతులు ఏర్పాట చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎంకేజేఎఫ్ హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, సూర్యపేట జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్ధన్, వేల్పుల శ్రీనివాస్, వీరాంజనేయులు, మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల వి. పాండురంగారావు, ట్రస్టీలు మందసూర్యప్రకాశ్, నిమ్మశంకర్, చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాలశ్రీనివాస్, సుంకరి రామూర్తి, ఆకుల రవీందర్, ఎడ్ల రంజిత్ పటేల్,విజయ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆభూతి శ్రీనివాస్, ఇప్ప రాకేష్ పటేల్,రాజు పటేల్,పంతం వెంకటేష్ పటేల్ , యూత్ ఫోర్స్ నాయకులు తోట సాయిచరణ్, అభిషేక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం వారిచే కనువిప్పు అవగాహన కార్యక్రమం

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి

రాయపోల్ ఫిబ్రవరి 18.( ప్రజా జ్యోతి) పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం శనివారం రాత్రి రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సయ్యద్ నగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. మూఢనమ్మకాలు, మంత్రాలు






తంత్రాలు, సామాజిక రుక్మతల గురించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వినియోగం, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్, మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మవద్దు, సైబర్ నేరాలపట్ల ప్రమాదంగా ఉండాలి. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. ఈ టెక్నాలజీ ప్రపంచంలో భానుమతి వాళ్లు చేశారు వీళ్ళు చేశారు అంటే నమ్మవద్దు ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలి కానీ చిన్న, చిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగులు వచ్చినాయని సోషల్ మీడియాలో పుకార్లు, షికార్లు చేస్తున్నారు, అలాంటి వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ప్రవేశించలేదు అని అన్నారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘ విద్రోహశక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా చెప్పవద్దు అని తెలిపారు. వాట్సప్ కు, ఫోన్ కు ఎలాంటి మెసేజ్ వచ్చిన ఓపెన్ చేయవద్దు స్పందించవద్దు. పోలీస్ కళాబృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి సిద్దిపేట రూరల్ టీమ్ కళాకారులతో కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, వెంకటాపురం రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి పాటల రూపంలో నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు. చిన్న, చిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయవద్దని ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే %చీజ్రా%. పోర్టల్ (%షుషు.ఎవఎవతీఎతీఅఎవ.ద్రశీజ.అఅ%)లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం టోల్ ఫ్రీ నెంబర్లు 1930, కాల్ చేయాలని సూచించారు. ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ ద్వారా అట్టినెంబర్ను %షుషు.ఎవఅతీ.ద్రశీజ.అఅ% వెబ్సైటులోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, దాని గురించి తెలియని వారు మీ సేవ కేంద్రంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్కు వచ్చి వివరాలు అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ సిఈఐఆర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి): తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదివారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,వికారాబాద్ జెడ్పీ చైర్పర్సన్ సునీత



మహేందర్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి పూల చెట్టును అందజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు.

# ఘనంగా మల్లన్న కళ్యాణం..!

నందిగామ, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో ఆదివారం మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ ఆధ్వర్యంలో



మల్లన్న కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%శా% కురుమల ఆరాధ్య దైవమైన మల్లన్న దేవుని కళ్యాణం ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం బోనాల ఊరేగింపు, పసుపు కుంకుమలతో, బండారుతో పోతురాజుల విన్యాసాలు అందర్నీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోతురాజులు భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక మాఫియా..

## -బండ రామేశ్వర పల్లీ వాగులో నుండి పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక రవాణా

## - మైనింగ్ అధికారుల జాడ ఎక్కడ..??

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 18. ఉమ్మడి మాచారెడ్డి మండలం చుక్కాపూర్ బండ రామేశ్వర పల్లి వాగులో నుండి జోరుగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా బహిరంగంగా మార్కెట్లో విక్రయిస్తున్నారు. సంబంధించిన అధికారులకు తెలిసి



తెలియనట్లు వ్యావరిస్తున్నారు..? మరియు అర్ధరాత్రి నుండి ఇసుకను తెల్లవారే దాకా జోరుగా ఇసుకను మార్కెట్లోకి రవాణా చేస్తున్నారు. ఇసుక మాఫియా దారులను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సంద్రమైన మల్లికార్జున స్వామి క్షేత్రం

సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం ఆదివారం భక్తజన సంద్రమైంది. బ్రహ్మోత్సవాల్లో నేడు ఐదో ఆదివారం కావడంతో దాదాపు 30 వేల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఎటుచూసినా జన సందోహం కనిపించింది. భక్తులు అభిషేకాలు, పట్నాలు, అర్చనలు, ఒడిబియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈవో ఎ.బాలాజీ, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి,కమిటీ సభ్యులు,అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967